జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 228 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:57 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


### సీఎం అభ్యర్థిగా తేజస్వీయాదవ్

న్యూఢిల్లీ, అక్టోబర్23 (ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం సమీపిస్తుంది. అలాంటి వేళలో సైతం విపక్ష కూటమి మహాగఠ్‌బంధన్‌లో సీట్ల సర్దుబాటు ఒక్క కొలిక్కి రావడం లేదు. అయితే ఈ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం ఏకాభిప్రాయానికి వచ్చినట్లు మీడియా కథనాల ద్వారా వెల్లడి అవుతోంది. సీఎం అభ్యర్థిగా ఆర్జేడీ అధినేత

మిగతా1 2లో..

### తెలంగాణ పదో తరగతి ఫీజుల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,అక్టోబర్23(ప్రజాజ్యోతి): తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల హెడ్‌మాస్టర్లకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపింది. హెచ్‌ఎంలు

మిగతా 2లో..

# ఎంత మంది ఉన్నా పోటీకి అర్హులే..

- ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత
- పంచాయతీ రాజ్ చట్టంలో మార్పులు
- సెక్షన్ 21(3) తొలగించాలని నిర్ణయం
- హైకోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు
- 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- సూపర్ స్పెషాలిటీలు యుద్ధప్రాతిపదికన పూర్తి
- బ్యాటరీ విద్యుత్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు
- 1500 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు
- వచ్చే నెల 7న మరోసారి కేబినెట్ భేటీ
- కేబినెట్ భేటీ అనంతరం పొంగులేటి వెల్లడి
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- గవర్నర్ జిష్ణుదేవ్ వద్దకు ఆర్డినెన్స్ బిల్లు



హైదరాబాద్,అక్టోబర్23(ప్రజాజ్యోతి): తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా

మిగతా 2లో..

**సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం కొనసాగుతుంది. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు కేబినెట్ ఆమోదించింది. పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 21(3)ని తొలిగించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై, బీసీ రిజర్వేషన్లపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించారు.**



### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై

# బీజేపీ పోరు

### నవంబర్ తొలివారంలో 'చలో హైదరాబాద్'

### బండి సంజయ్‌తో కాలేజీ యాజమాన్యాల భేటీ

హైదరాబాద్,అక్టోబరు 23 : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్య ధోరణితోపాటు విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరించడాన్ని తెలంగాణ భారతీయ జనతా పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. ఇప్పటికే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందితో నవంబర్ తొలివారంలో 'చలో హైదరాబాద్' నిర్వహించేదుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించేదాకా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. గత

మిగతా 2లో..



# కేటీఆర్ పెడబొబ్బలు పెట్టి ఏం లాభం?

- పిచ్చిపిచ్చిగా వాగినంత మాత్రాన మొగోడివి కాదు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్23(ప్రజాజ్యోతి): సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆది శ్రీనివాస్ 'కేటీఆర్.. నువ్వెన్ని పెడబొబ్బలు పెట్టినా ఏం ఉపయోగం లేదు. మా ముఖ్యమంత్రి పైన పిచ్చి పిచ్చిగా వాగినంత మాత్రాన నువ్వు పెద్ద మొగోడివి కావు' అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంత

మిగతా 12లో..

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

### 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి'

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం
- జూబ్లీహిల్స్ ఎన్నికపై కేసీఆర్ సమావేశం



హైదరాబాద్,అక్టోబర్23(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు."కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ

మిగతా 2లో..

### రేవంత్ పాలనలో దర్జాగా

# సెటిల్‌మెంట్లు

- ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు
- కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు
- సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్23 (ప్రజాజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి

మిగతా 12లో..

### సబ్ రిజిస్ట్రార్ల నియామకం..

**రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14మంది రాక**

**తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం**

హైదరాబాద్,అక్టోబరు23: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందుకు సంబంధించిన విషయాలను మీడియాకు

మిగతా 12లో..

### గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

**తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు**

మెల్‌బోర్న్,అక్టోబర్23 (ప్రజాజ్యోతి): తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్'

మిగతా 12లో..

# గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు జరిగాయి


### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ



హైదరాబాద్, అక్టోబర్ 23: తెలంగాణ గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత లేఖ రాశారు. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రూపు-1 నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు విరుద్ధంగా నియామకాలు చేపట్టినట్టు తనకు నిరుద్యోగులు ఫిర్యాదులు చేశారని పేర్కొన్నారు. నిరుద్యోగులు లేవనెత్తుతున్న అంశాలపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రూప్-1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నంబర్ ఇవ్వడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని లేఖలో రాసుకొచ్చారు. గ్రూపు-1 పేపర్ల మూల్యాంకనంలో తమకు అన్యాయం జరిగిందని తెలుగు మీడియం అభ్యర్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఇటీవలే గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన 562 అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన సంగతి తెలిసిందే.

# వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

### హెచ్చరించిన వాతావరణశాఖ



హైదరాబాద్,అక్టోబర్23 (ప్రజాజ్యోతి): తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ

మిగతా 12లో..

# సంపాదకీయం

## డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం !

దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్ధిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలిటి మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

### తెలంగాణ పదో తరగతి ఫీజుల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.

## మహాకూటమి పోస్టర్ నుంచి రాహుల్ ఫొటో అవుట్

న్యూఢిల్లీ, అక్టోబర్23 (ప్రజాజ్యోతి): కూటమి తరఫున సీఎం అభ్యర్థి ప్రకటన కోసం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ పోస్టర్ల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. వచ్చే నెల బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నేడు ప్రతిపక్ష కూటమి పార్టీలు పాట్నాలోని ఓ హోటల్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్లలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఫొటోను మాత్రమే ప్రముఖంగా ప్రదర్శించారు. మిగతా భాగస్వామ్య పార్టీల నేతల చిన్న ఫొటోలను పోస్టర్లలో ఏర్పాటు చేశారు. అయితే, అందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఫొటో మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన పోస్టర్లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు విమర్శలకు ఎక్కుపెట్టింది.

# ఎంత మంది ఉన్నా పోటీకి అర్హులే..

మొదటిపేజీ తరువాయి..

పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నొక్కిచెప్పారు. ఈ అంశంపై నవంబర్ 3న హైకోర్టులో విచారణ జరగనుందని తెలిపారు. "ఉన్నత న్యాయస్థానం నుంచి తీర్పు రాగానే, కేబినెట్‌లో చర్చించి స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటాం. ఈ క్రమంలో నవంబర్ 7న మరోసారి కేబినెట్ సమావేశం అవుతుంది" అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ సమావేశంలో కేవలం ఎన్నికల అంశమే కాకుండా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో పాటు, 1500 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ విద్యుత్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాతబడిన రామగుండం థర్మల్ ప్లాంట్‌ను కూల్చివేయాలని కూడా నిర్ణయించింది. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ బాధితుల సమస్యపై కేబినెట్ ప్రత్యేకంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం వారిని పట్టించుకోలేదని విమర్శించారు. శ్రీశైలం నుంచి గ్రావిటీ ద్వారా నీటిని అందించేందుకు 44 కిలోమీటర్ల పొడవైన టన్నెల్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. "ఈ టన్నెల్ నిర్మాణాన్ని పాత పద్ధతిలో కాకుండా, ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం" అని ఆయన పేర్కొన్నారు.


# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ పోరు



మొదటిపేజీ తరువాయి..

రెండురోజులుగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావులను కలిసి మద్దతు కోరుతున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో పలువురు ఇంజనీరింగ్, బీఈడీ, ఇతర ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సమావేశం అయ్యాయని తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌తోపాటు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తమ గోడును వెళ్లబోసుకున్నాయి. 'తెలంగాణలో సుమారు 2500 ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. ఇంజనీరింగ్, మెడిసిన్, బీఈడీ, డిగ్రీతో సహా 15 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ప్రైవేట్ కాలేజీల్లో చదువుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా బకాయిలు ఇవ్వడంలేదు. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. కాలేజీల్లో చదువు చెప్పే అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నాం. కాలేజీ అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీలూ చెల్లించలేకపోతున్నాం. జీతాలు రాకపోవడంతో అధ్యాపకులు సైతం నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. కాలేజీలనిర్వహణ పెనుభారంగామారింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆయా విద్యార్థులు ఉన్నత కోర్సులకు వెళ్లలేక, ఉద్యోగాలు పొందలేక ఇబ్బంది పడుతున్నారు. అంతిమంగా 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదివే విద్యార్థులంతా పేదరికం నుంచి వచ్చిన వాళ్లేనని, వాళ్లు సొంతంగా ఫీజులు కూడా చెల్లించే పరిస్థితి లేదు' అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇస్తున్న హామీలేవీ అమలు కావడం లేదు. పోయిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇకపై ప్రతినెలా రూ.500 కోట్ల చొప్పున ఏడాదిలో రూ.6వేల కోట్లు చెల్లిస్తానని, వీటితోపాటు మిగిలిన బకాయిలన్నీ చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అయినా నేటి వరకూ ఒక్క నెల బకాయి కూడా చెల్లించలేదు. మాటను నిలబెట్టుకోనందుకు తాము సమ్మె నోటీసు ఇస్తే కాలేజీల్లో తనిఖీల పేరుతో విజిలెన్స్ టీమ్ లను పంపి బెదిరిస్తున్నారు. బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లిస్తే తనిఖీలు చేసినా తమకు ఇబ్బంది లేదు. మేము పొరపాట్లు చేస్తే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పేర్కొన్నాయి. కాలేజీల యాజమాన్యాల ఆవేదన విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌తో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేలా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల పక్షాన బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ విషయంలో కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తక్షణమే బకాయిలన్నీ చెల్లించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు భవిష్యత్తు కార్యాచరణపై కాలేజీ యాజమాన్యాలతో బండి సంజయ్, లక్ష్మణ్ చర్చించారు. రెండు, మూడు రోజుల్లో నగదు చెల్లించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అందులో వివిధ రూపాల్లో నిరసనలు తెలపడంతోపాటు నవంబర్ మొదటి వారంలో రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో చదివే లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించే విషయంపై చర్చలు జరిపారు. ఒకటి, రెండు రోజుల్లో బీజేపీ పక్షాన రాష్ట్ర నాయకత్వం యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం




మొదటిపేజీ తరువాయి..

ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్. జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

### సీఎం అభ్యర్థిగా తేజస్వీయాదవ్

మొదటిపేజీ తరువాయి..



లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వీ యాదవ్‌ను ఎంపిక చేసినట్లు ఆ కథనాల సారాంశం. దీనిపై ఈ రోజు అంటే.. గురువారం సాయంత్రం మహాగఠ్‌బంధన్‌లోని పార్టీలన్నీ కలిసి ప్రకటిస్తాయని సమాచారం. 243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి రెండు దశల్లో.. అంటే నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆర్జేడీ 143 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. సీపీఐ 9, సీపీఐ (ఎం) 4 స్థానాల్లో అభ్యర్థులను రంగంలోకి దింపింది. మరో ఎనిమిది స్థానాల్లో మాత్రం ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు.. ఎవరికి వారు తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. అంటే మహాగఠ్‌బంధన్‌లోని పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొందని దీనిని బట్ట అర్థమవుతుంది. అయితే ఈ కూటమిలో చీలక ఏర్పడిందంటూ ఇప్పటికే పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెలువడనున్నాయి. దీంతో ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.


**ప్రకటన**

రెవెన్యూ చిలుకూరు, దయాల్ గార్డెన్ ఫ్లాట్ నంబర్ 90,92, సి, 31, సి 32 ఫ్లాట్ అమ్మేవారు :**షేక్ అలీల్ సాబ్** ఫ్లాట్ కొనువారు, మోబిన్ షరీఫ్ ఫోన్ నెంబర్. **9014252900**

రెవెన్యూ చిలుకూరు ఫ్లాట్ నంబర్, సి 24, సి 23, సి 30, సి 32, ఫ్లాట్ అమ్ముువారు, **షేక్ అలీ సాబ్** ఫ్లాట్ కోను వారు, మహమ్మద్ కైసర్ **అలీ** ఫోన్ నెంబర్ **8328167323** పై నున్న ప్లాట్ల కొనుగోలు, అమ్మకాల లావాదేవీ లో ఏలాంటి సమస్యలున్న పై నంబర్లకు సంప్రదించగలరు..

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**డిక్లరేషన్**
**ఫారం నెం: VII**
భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసము మరియు పున:స్థాపన హక్కు చట్టము, 2013వ సంవత్సరము కేంద్ర చట్టము 30/2013/లోని సెక్షన్ 19/1/ మరియు రాష్ట్ర ప్రభుత్వ నియమావళి 2014లో నియమము 25/1/ ననుసరించి

ఇ1/7984/2024 తేది: 15-10-2025
నెం.డి/2857/2024 తేది: 22-09-2025

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా & మండలం, గొల్లగూడ గ్రామము & మండలములో విస్తీర్ణం ఎ.0.12 గుం.ల భూమి ప్రజా ప్రయోజనార్థం నీటి సరఫరా ప్రాజెక్టు కొరకు భూమి అవసరం ఉన్నదని భావించినందున ఈ దిగువ చూపిన భూమి అవసరం ఉన్నది.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా & మండలం, గొల్లగూడ గ్రామములో విస్తీర్ణం ఎ. 0.12 గుంటల భూమి ఎక్కువ లేదా తక్కువ షెడ్యూలులో చూపబడిన భూమిపై తెలుపబడిన ప్రజా ప్రయోజనార్థం గురించి అవసరమైనందున భూమి సేకరించుటకు రూఢి ప్రకటన / డిక్లరేషన్/ జారీ చేయనైనది.

షెడ్యూలు
గ్రామం: గొల్లగూడ, నల్లగొండ మండలం: చిట్యాల
జిల్లా: నల్లగొండ

| క్రమ సం ఖ్య | సర్వే నెం. | భూమి విధం | భూమి రకం | భూసేకరణ లో పోవు విస్తీర్ణం ఎ.గుం. | భూమిపై ఆసక్తి (హక్కు) గల వ్యక్తి పేరు పేరు మరియు తండ్రి పేరు | [illegible] |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 354 | పట్టా | ఖుష్కి | 0.02 | రావిరాల లీలమ్మ భర్త రాములక్ష్మయ్య | - |
| 2 | 478 | పట్టా | ఖుష్కి | 0.10 | రావిరాల రవి కిరణ్ తండ్రి రాములక్ష్మయ్య | - |

ప్రతిపాదిత భూమి, భూసేకరణ చట్టము, 2013 (నెం.30/2013) లోని సెక్షన్ 15 ప్రకారము సంబంధిత యజమాని నుండి ముసాయిదా నోటిఫికేషన్‌పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో ఎటువంటి అభ్యంతరములు రానందున సెక్షన్ 19/1 ప్రకారము డిక్లరేషన్ జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితునికి కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరము లేదు. తెలంగాణ ప్రభుత్వం, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013లోని చాప్టర్-II & III నిబంధనల నుండి నీటి సరఫరా ప్రాజెక్టు కొరకు మరియు The Secretary to Government, MA Department, Government of Telanagana గారి లేఖ నందు సెక్షన్ 10ఎ, చట్టము 2013 క్రింద అధ్యయనము-I & II ద్వారా ఈ ప్రాజెక్ట్ నుండి మినహాయించబడినదిను జారీచేసినది.

ప్రతిపాదిత భూసేకరణ భూమిలో ఎటువంటి భూగర్భ గనులు, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యము అయినచో అట్టివి భూసేకరణ వుద్దేశమునకు స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాను ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణాధికారి మరియు రాజస్వ మండలాధికారి, నల్లగొండ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో వుండును.

సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి & భూసేకరణ అధికారి, నల్లగొండ
సం/- అదనపు కలెక్టరు, (రెవెన్యూ) నల్లగొండ
సం/- జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR RO.No.752/LA/PP/Advt/Pub/2025-26

తెలంగాణ ప్రభుత్వము
**నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ**
ఇరిగేషన్ సర్కిల్, హిల్ కాలనీ, నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా, హిల్ కాలనీ, ఇరిగేషన్ సర్కిల్ నుండి టెండర్లు ఆహ్వానించుచున్నారు. టెండర్ నోటీస్ నెం. 17ఎస్ఇ/ఐసిహెచ్‌సి/2025-26, తేది: 23.10.2025 (3వ కాల్). పని పేరు: నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ సర్కిల్, హిల్ కాలనీనకు సంబంధించి లాస్కర్స్ / హెల్పర్స్ కొరకు పనిముట్లు మరియు పరికరాల కొరకు అవసరం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు హెడ్ వర్క్స్ & కెనాల్ నెట్ వర్క్ కొరకు ఒ & ఎం కార్యకలాపాల నిమిత్తం లాస్కర్స్ / హెల్పర్స్ కొరకు పనిముట్లు మరియు పరికరాల యొక్క సేకరణ. ఇసివి రూ. 27,94,426/-. తేది 24.10.2025 నుండి 31.10.2025, మ. 3.00 గం.ల వరకు దరఖాస్తులు లభిస్తాయి మరియు చివరి తేది: 31.10.2025, సా. 4.00 గం.ల వరకు స్వీకరిస్తారు. తదుపరి సమాచారము కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ను సంప్రదించగలరు.

సం/- బి.వి. మల్లికార్జునరావు, పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, హిల్ కాలనీ, నల్లగొండ జిల్లా

R.O.No.9606-PP/CL/ADVT/1/2025-26, Date:23.10.2025

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంపై జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదు

– ఎమ్మెల్యే పి.ఎ.శ్రీధర్



**మంచిర్యాల, 23, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు, జరుగుతున్న ప్రచారం లో ఎలాంటి నిజం లేదని ఎమ్మెల్యే పి ఎ .శ్రీధర్ స్పష్టం చేశారు .ఎమ్మెల్యే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని, ఎప్పటికప్పుడు నియోజకవర్గ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో చర్చిస్తున్నారని, బుధవారం కూడా పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ట్రాఫిక్ వ్యవస్థపై ఫోన్ లో పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారన్నారు . ఎమ్మెల్యే ఆరోగ్యం పైన కొంత మంది పని గట్టుకొని వివిధ రకాల ప్రచారం చేస్తున్నారని,ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని వస్తున్నా ప్రచారాన్ని ఎలాంటి ప్రచారం నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు .తమ ఎమ్మెల్యే ఆరోగ్యము విషయం లో వస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా అందరిని కోరారు .

## పెంచికల్ మండలంకేంద్రంలో 85వ,కొమురం భీం వర్ధంతి వేడుకలు....

**చింతల మానేపల్లి, 23, అక్టోబర్(ప్రజాజ్యోతి) :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలకేంద్రంలో అమరవీరు డు కొమరం భీం,85వ వర్ధంతి వారోత్సవాలు సందర్భంగా మండల కేంద్రంలో ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో కొమరం భీమ్ వర్ధంతి నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఆదివాసుల ఐక్యంగా ఉండాలని ఆదివాసి సమస్యలపై కలిసికట్టుగా పనిచేయాలని, భవిష్యత్తు ప్రాణాలిక సిద్ధం చేస్తూ కొన్ని డిమాండ్స్ తయారు చేశారు.కొమురం భీం ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలని, ఆదివాసులు నినాదాలు చేస్తూ, సాంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోతే ఆదివాసి లకు మనుగాడ కరువు అవుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గోండు వాన ఆదివాసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిసీడం.అశోక్,పెంచికల్ పేట్ మండల అధ్యక్షుడు ఆలం శకారం, గౌరవాధ్యక్షులు తెలండి మధుకర్, మడవి మల్లేష్ రాజధాని సేవ సమితి మండల అధ్యక్షుడు,రాయి సెంటర్ సర్ మేడి పొరతటి ప్రభాకర్, కోడప భుజంగరావు, తలండి మధుకర్, కోడప పుల్లయ్య, భాస్కర్,మధునయ్య, శివయ్య, బాపురావు,జయరాం, ఆలం శ్యామ్ రావు, పెందం లచ్చి రామ్ ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## మత ఉన్మాదులను అడ్డుకోలేక అరెస్టులా

– బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్



**ఖానాపూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** "గో" రక్షకుడు ప్రశాంత్‌పై కాల్పులు జరిగిన ఘటనకు నిరసనగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆధ్వర్యంలో శాంతి యుతంగా నిరసన తెలియజేస్తుంటే, మా నాయకు లను, కార్యకర్తలను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్భాగ్యకర విధానాలకు నిదర్శనమని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్అన్నారు గురువారం ఖానాపూర్ లో బీజేపీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు ఆలయాలపై దాడులు పెరుగుతున్నా...మరోవైపు ఉన్మాద మూకలు బహిరంగంగా తుపాకులతో కాల్పులు జరుపుతున్నా ఓ వర్గం ఓట్ల కోసం సిగ్గులేకుండా నిశ్శబ్దంగా ఉండడం హిందువులను అవమానించడమే అవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గో హత్యలను అడ్డుకోలేరు. గోమాత హత్యలను అడ్డుకోవాలని చూస్తున్న వారిపై విద్రోహ శక్తులు కాల్పులు జరిపితే స్పందించలేరనీ, హిందూ ఆలయాల పై దాడి జరిగితే "పిచ్చి" ప్రకటనలు చేస్తారని విమర్శించారు ఇంత చేతగాని విమర్శించారుకాంగ్రెస్ ప్రభుత్వానికి హిందువుల ఐక్య శక్తి చూపే సమయం ఆసన్నమైందనీ పేర్కొన్నారు. గోరక్షకుడు ప్రశాంత్ పై కాల్పులు జరిపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా గో హత్యలను చిత్తశుద్ధితో అడ్డుకోవాలి. లేకుంటే జరిగే పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందనీ రితేష్ రాథోడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో,జిల్లా నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, మాదిరే శ్రీను, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్, ప్రధాన కార్యదర్శులు జెట్టి సురేందర్, దాసరి శ్రీను,నాయకులు బత్తుల నారాయణ, కొండజి ప్రశాంత్, పుప్పాల పవన్, కాంతి లింబాద్రి, ఎనగందుల నారాయణ, దానిపెల్లి సుధాకర్, రాపెల్లి రవీందర్,నారపాక నరసయ్య,అడిదెల మహేష్, చిలుకూరి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ తాండూర్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం

ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసేది పోలీసులే యువత పోలీస్‌తో భాగస్వామ్యం కావాలి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్





**తాండూర్ అక్టోబర్ 23(ప్రజాజ్యోతి) :** అన్ని ప్రభుత్వ విభాగాల్లో ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసే విభాగం పోలీస్ విభాగం ఒక్కటేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.గురువారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సిపి మాట్లాడుతూ అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల రక్షణ భద్రత విషయంలో ముందుకు సాగుతున్నామని అమరుల త్యాగాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు భవిష్యత్తులో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్ శాఖలు పనిచేయడానికి ఇష్టంతో ఆసక్తితో ప్రయత్నించేవారు ఉన్నారన్నారు మీలాంటి యువతను ప్రోత్సహించడానికి మా పోలీస్ శాఖ ఎప్పుడు తోడ్పాటును అందించడంలో ముందుంటామన్నారు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి ఉన్నత ఉద్యోగస్థానాలు నిలబడాలన్నారు నేటి తరం యువత చదువుతోపాటు శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలను ఎంతగానో దోహదపడతాయని ప్రతి ఒక్క క్రీడారంగంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అందుకోసమే మా పోలీస్ శాఖ తరపున మీకు క్రీడల కిట్లను అందిస్తున్నామన్నారు. ఆతర్వాత కమిషనర్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి అని రిసెప్షన్ కానిస్టేబుల్ ని అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ మరియు సిబ్బంది కి సూచించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు సంబంధిత రికార్డులను చూసి సిపి సంతృప్తి వ్యక్తం చేశారు. సీపీ వెంట డీసీపీ మంచిర్యాల %జు% భాస్కర్, ఏసీపీ బెల్లంపల్లి రవి కుమార్ తాండూర్ సీ ఐ దేవయ్య, తాండూర్ ఎస్ ఐ కిరణ్ కుమార్, మాదారం ఎస్సై సౌజన్య సిబ్బంది ఉన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలెరో వాహనం







### అక్కడికక్కడే ఇద్దరు మృతి

**జన్నారం, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** బొలెరో వాహనం మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందిన సంఘటన జన్నారం మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జైనూర్ కు చెందిన బోలేరో వాహనం జన్నారం నుండి జైనూర్ వైపు వెళ్తున్న సమయంలో ఉట్నూర్ మండలం ఘన్పూర్ కు చెందిన ధోసండ్ల అంకన్న (58),నాగాపూర్ కు చెందిన సిడం మోతీరాం లు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ను జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామ సమీపాన ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. బొలెరో వాహనం నడుపుతున్న షేక్ అల్మాస్ కు ఎలాంటి గాయాలు కాలేదు. సంఘటన స్థలాన్ని లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష సందర్శించారు.ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని ఈనెల 25న నిరసన దీక్ష..

మంచిర్యాల జిల్లా బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు



**మంచిర్యాల, 23, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ విషయంపై ఈ నెల 25 న మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో నిరసన దీక్షను చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నిరసన దీక్షకు వివిధ కుల సంఘాల బీసీ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఏ ఉద్యమం లేకుండానే అగ్ర కులాలకు రిజర్వేషన్లను కల్పించిన బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన బీసీల ప్రజాస్వామ్య వాటా కోసం పోరాడుతుంటే నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన ఆకాంక్షను గుర్తించి 42 శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ సమాజానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపురి భీమ్ షేన్, చంద్రగిరి చంద్రమౌళి, ధర్మాజీ మల్లేష్ లు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో మద్యం షాపుల దరఖాస్తులలో ట్విస్ట్..

– గడువు పొడగించిన పెరగని దరఖాస్తుల సంఖ్య

– ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ



**మంచిర్యాల, 23, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన మద్యం షాపుల టెండర్ల దరఖాస్తుల కార్యక్రమం గురువారంతో ముగిసింది. వాస్తవానికి ఈనెల 18వ తేదీ చివరి తేదీ అయిన కూడా దీపావళి పండుగ, సెలవు రోజుల కారణాలతో ఈనెల 23 వరకు అనగా గురువారం వరకు దరఖాస్తుల ప్రక్రియను ఎక్సైజ్ శాఖ అధికారులు పొడిగించారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూరు ప్రాంతాలకు గాను 73 షాపులకు మంచిర్యాల జిల్లాలోని గోదావరి రోడ్డు లోపల ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న సెన్వైన సీనియర్ సిటిజన్స్ డేకేర్ సెంటర్‌లో ఎక్సైజ్ శాఖ అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ రెండవసారి పొడిగించిన తేదీ కూడా గురువారంతో ముగిసింది. ఇక ఈనెల 27 టెండర్లు వేసిన దరఖాస్తుదారులకు "డ్రా" పద్ధతిలో షాపులను కేటాయించనున్నారు.. మంచిర్యాల జిల్లాలో ఉన్న 73 షాపులో గాను ఈనెల 18 వరకు 1600 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు తేదీ పొడగించిన తర్వాత బుధవారం వరకు అనగా ఈనెల 22 వరకు వచ్చిన మొత్తం దరఖాస్తుల సంఖ్య కేవలం 1624 మాత్రమే అని గణాంకాల ద్వారా తెలిసింది. జిల్లాలో ఉన్న 73 షాపుల ప్రాంతాలైన మంచిర్యాల, బెల్లంపల్లి,లక్షెట్టిపేట, చెన్నూరులకు కేటాయించిన షాపులకు వచ్చిన దరఖాస్తులు వివరాలను పరిశీలిస్తే మంచిర్యాలలో 26 షాపులో కాను 751, బెల్లంపల్లిలో 25 షాపులకు గాని 409, లక్షెట్టిపేటలో 12 షాపులో గాని 243, చెన్నూరులో 10 షాపులకు గాను 221 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం కలిపి ఒక 1624 దరఖాస్తులు రావడం జరిగింది. పొడిగించిన ఈ ఆఖరి మూడు రోజుల్లో కనీసం మరొక వెయ్యి దరఖాస్తుల వరకు రావచ్చని ఎక్సైజ్ శాఖ అంచనా వేసింది. కానీ ఆ పరిస్థితి కనిపించలేదు. దరఖాస్తు రుసుము మూడు లక్షల వరకు ఉండటం ,అది కూడా తిరిగి చెల్లించబడని రుసుము కావడంతో కొంతమంది సిండికేట్ గా ఏర్పడి దరఖాస్తులను దూరంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా ఈ జిల్లాలో 73 దరఖాస్తులకు గురువారంతో కలిపి దాదాపు రెండు వేల లోపు దరఖాస్తులు రావడం అనేది మామూలైన విషయమేమి కాదు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం ముగియడంతో దరఖాస్తు చేసుకున్న ఆశావాహులు ఈనెల 27న జరిగే డ్రా కార్యక్రమం కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. మరి ఆ 73 షాపులు ఎవరి చేతికి అందుతాయో చూడాలి మరి.

## ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో వివిధ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పనులన్నీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాలో నిర్మాణంలో ఉన్న పనుల పురోగతిపై వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ మండలాల్లో నిర్మాణంలో ఉన్న పనులను గురించి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులు, పనుల పురోగతి, పూర్తి చేయడానికి ఉన్న గడువు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు అంతా పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. పనులన్నీ నిర్ణిత గడువులోగా, నాణ్యవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఓ జీవరత్నం, వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులు సందీప్, వేణుగోపాల్ సునీల్ కుమార్, గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నస్పూర్ జోన్ నూతన కమిటీ



**మంచిర్యాల, 23, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ మంచిర్యాల కార్పొరేషన్ నస్పూర్ జోన్ కమిటీని జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్‌ల సమక్షంలో మంచిర్యాల పట్టణం లోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశం లో నస్పూర్ జోన్ అధ్యక్షులు కుర్రె చక్రవర్తి కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు వెంకటేశ్వరరావు కృష్ణమూర్తి, స్టేట్ కౌన్సిలర్ మెంబర్ బియ్యాల సతీష్ రావు సీనియర్ నాయకులు రాపర్తి వెంకన్న ,మాజీ ఎంపీపీ మంత్రి రామయ్య , బీజేపీ నాయకులు పాల్గొన్నారు. కమిటీ ఉపాధ్యక్షులుగా బూసారపు తిరుపతి, ఆడెపు కుమారస్వామి , మాడిశెట్టి మహేష్, బుద్దె మహేశ్వరిలను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా బుర్ల చిరంజీవి, మద్ది సుమన్ యాదవ్, కాదాస భీమయ్యలను, కార్యదర్శులుగా మీన సూరి, శానకొండ రాజేందర్, అగ్గు మల్లేష్, కోయినవేణి మమత , కోశాధికారిగా పందిళ్ల రాజేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటి తక్షణమే అమలులోకి వస్తుందని నాయకులు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం...

– సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సిసిఎల్) ఆధ్వర్యంలో బెల్లంపల్లి లో మెగా జాబ్ మేళా – 2025


– గోడ ప్రతులను అవిష్కరించిన ఎమ్మెల్యే, సింగరేణి సిఎండిలు



**మంచిర్యాల, 23, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం కలిపిస్తు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సిసిఎల్) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా–2025 పేరున మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో ఏర్పాటు చేస్తున్నారు. బెల్లంపల్లి ఎ.ఎంసి.క్రీడా మైదానం లో ఈ నెల 26 న ఆదివారం : ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ మెగా జాబ్ మేళా–2025 కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సింగరేణి భవన్ హైదరాబాద్‌లో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ జాబు మేళాకు 75కు పైగా కంపెనీలు వస్తున్నాయని, 4 వేలకుకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. 7వ తరగతి నుండి పీజీ వరకు అరతల్లో 10, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, బిఈ, బి.టెక్, ఎం.టెక్, ఎంబిఎ, ఎంసిఎ, బి ఫార్మసీ, ఎం.ఫార్మసీ, పోస్ట్ గ్రాడ్యుఏషన్ మొదలైన అరతలు కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళా–2025లో పల్గోనవచ్చాని, హెల్ప్‌లైన్ నంబర్లు 7997222229 /8886302244 గ తెలిపారు. ఈ మంచి ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకుని యువత వారి భవిష్యత్తు కోసం అడుగు వేయాలని సూచించారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

– కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి) :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద నిర్వాహకుల సమాచారం, టెంట్, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. రైతులకు వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి టోల్ ఫ్రీ నంబరు 9182958858 ను ప్రదర్శించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని వివరించారు. సరిపడినంతమంది సిబ్బంది, కూలీలు, సరిపడినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు, గన్ని సంచులు, ఉంచుకోవాలన్నారు. అధికారులు నిరంతరం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో చూడాలని అన్నారు. రోజువారీగా వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను రోజువారీగా నివేదికలను తమకు అందజేయాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు నిర్ణిత గడువులోగా డబ్బులు జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, మేనేజరు సుధాకర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐజా నుండి కర్నూల్ వెళ్లే రహదారి గుంతల మయంగా ఉంది

**గుంతలు ఉండడంతో రోజు ఒక్కరు కింద పడుతున్నారు**

**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**పై అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**సామాజిక కార్యకర్త సుధాకర్ గౌడ్**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 23:
ఐజ నుండి కర్నూల్ కి వెళ్లే రహదారి గుంతలుగా ఉంది కాబట్టి ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.నాగర్





కర్నూల్ టిడిపి పార్టీ ఇంచార్జ్ సిటీ పాడు టి.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ..ఆర్ అండ్ బి అధికారులకు నాయొక్క మనవి అయిజ నుండి కర్నూలు రోడ్డు నందు భారత్ మాల రోడ్డు కు సమీపంలో ఉన్న కల్వర్టు మధ్య పెద్ద గుంత లుగా ఏర్పడినది దాని కారణంగా వాహనదారులకు చాలా మందికి ప్రమాదాలు జరుగుతున్నాయి.నీటి పారుదల శాఖ కాలువలు తవ్విన చోట కూడా రోడ్డు వేయకుండా మట్టితో సరిపెట్టి వదిలేశారు ఇవ్వన్ని ప్రమాదాల నిలయంగా మారినవి కావున వాహనదారులకు ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా ఉండాలంటే రోడ్డు గుంతల విషయంలో అధికారులు లు,నాయకులు తగు చర్యలు తీసుకోవాలని టి.సుధాకర్ గౌడ సామాజిక కార్యకర్త కోరుతున్నారు.ఈ సమస్యకు పరిష్కారం కాకపోతే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరుగుతుంది తెలిపారు.

# దళారుల ప్రమేయం లేకుండా పేదలకు ప్రభుత్వ పథకాలు

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన 6 గ్రామాల లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ**

**డ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక**

**గత పది సంవత్సరాలలో ఒక్క శాతం కూడా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం**

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారులు**

మహబూబ్ నగర్ అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )
దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ



పథకాలు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన చౌదర్ పల్లి, మాచన్ పల్లి తాండా, ఫతేపూర్, ఓబ్లాయిపల్లి, కోడూరు, మాచన్ పల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై డ్రా ద్వారా ఎంపికైన 180 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇంటి పట్టాలను అందజేశారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఒక్క శాతం కూడా కట్టించి పేదలకు ఇవ్వలేదని, పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ఆశ చూపించి మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, తొమ్మిది కోట్ల రూపాయలు మంజూరు చేయించి, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి, తాగునీరు, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక వసతులు కల్పించామని ఆయన గుర్తు చేశారు. అర్హుల జాబితాలో ఎవరి ఒత్తిడి, ప్రమేయం లేకుండా అధికారులకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ ఇచ్చామని, దానితో లబ్దిదారులను గుర్తించడంలో , ఎంపిక చేయడంలో అధికారులు పూర్తి పారదర్శకంగా, రూల్స్ ప్రకారమే వ్యవహరించారని ఆయన అన్నారు . ప్రజా ప్రభుత్వం లో నిజమైన లబ్దిదారులకే న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు రానివాళ్ళు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి పేదవాడికి సొంతింటి కళ నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. మొదటి ఫేజ్ లో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, రెండవ ఫేజ్ లో సైతం 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, డబుల్ బెడ్రూం ఇండ్లు రాని లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా డ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇండ్లు పొందిన లబ్దిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, శిక్షణా కలెక్టర్ క్రిస్టినా ఇవాంజిలీన్, హౌసింగ్ పిడి వైద్యం భాస్కర్, ఆర్డీఓ నవీన్, మహబూబ్ నగర్ గ్రామీణ మండల తహశీల్దార్ బి.శ్రీనివాసులు, ఎంపిడిఓ కరుణశ్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాంచంద్రయ్య, పండరయ్య, గోవింద్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మైబు, తుప్పలి ఆంజనేయులు, భాస్కర్, నరేష్, రవింధర్, జి.ఆంజనేయులు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓపీ, ఐపి రోగుల వైద్య సేవలు మరింత మెరుగ్గా ఉండాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో



ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయు సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని,ప్రజలకు నాణ్యమైన సత్వర సేవలు అందించాలని ఆదేశించారు.ఓపీ మరియు ఐపి రోగుల వైద్య సేవలు మరింత మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, వంద శాతం నార్మల్ డెలివరీలు చేయాలన్నారు.గర్భిణుల ఆంటీనేంటల్ (ఏ ఎన్ సి)కేర్ నమోదు ఖచ్చితంగా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించి,అవసరమైన ఐరన్,కాల్షియం టాబ్లెట్లు సమయానికి అందించాలన్నారు.హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న గర్భిణీలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.గర్భిణీల పల్స్ రేట్ చెకప్,స్కానింగ్ సమయానికి జరిగేలా చూసి,వారు సమయానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తూ ఉండేలా ప్రోత్సహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా వినియోగించాలన్నారు.బేబీ వార్మ్,స్టెరిలైజేషన్ పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ల్యాబ్ రిపోర్టులు సమయానికి అందజేయాలని,సబ్ సెంటర్లలో వ్యాక్సినేషన్ సమయానికి అందించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని టాబ్లెట్లు ఉ ఒడాలని సూచించారు. గ్రామాలలో 30 సంవత్సరాలకు పైబడిన వారిని గుర్తించి వారిలో లో బి.పి,షుగర్ లాంటి వ్యాధులను గుర్తించి అవసరమైన మందులు అందజేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గర్భిణీ స్త్రీలతో మాట్లాడి,వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.వారిలో ఒక గర్భిణీ మహిళ మాట్లాడుతూ,"ఇది నా మూడో ప్రసవం.గత రెండు డెలివరీలు గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగాయి, అక్కడ



అన్ని విధాల సౌకర్యాలు లభించాయని తెలిపారు.ప్రస్తుతం కూడా వైద్య సిబ్బంది ప్రతి దశలో మాకు మార్గదర్శకత్వం అందిస్తూ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.అలాగే తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు.ఇటిక్యాల మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి,భూ భారతి రిజిస్ట్రేషన్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. భూ భారతీ రికార్డులు స్పష్టంగా,అప్-టు-డేట్‌గా ఉంచడం,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సేవలను సమయానికి,పారదర్శకంగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్రప్ప,డాక్టర్ అనిరుధ్,రెవిన్యూ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):
ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉండాలని



న్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా వరి కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉ ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. సన్న రకానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తున్న నేపథ్యంలో తప్పనిసరిగా సన్నాలను గుర్తించడం నేర్చుకోవాలన్నారు. సన్న, దొడ్డు రకాలకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే తేమ శాతం వివరాలు రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు.ఖరీఫ్ 2025-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. శిక్షణలో నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకున్న వారికి మాత్రమే కేంద్రాలను కేటాయించాలని, శిక్షణ పై ఆసక్తి లేని వారికి కొనుగోలు కేంద్రాలను కేటాయించవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ట్రైనింగ్ తీసుకున్న ఇంచార్జి లు, ఆపరేటర్ లు మాత్రమే సెంటర్ లలో కనిపించాలని, వేరే వ్యక్తులు ఉ ఒడడానికి వీల్లేదని ఆదేశించారు.ధాన్యంలో తాలూ తరుగు లేకుండా రైతులకు సూచనలు చేయాలని, తాలు ఏమైనా ఉంటే క్లీనింగ్ యంత్రాల ద్వారా తొలగించాలని తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. హార్వెస్టర్లతో మాట్లాడి పంటలో సరైన సమయంలో మాత్రమే కోతలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హార్వెస్టర్లు పంట కోసేటప్పుడు బ్లోయర్ ఆక్టివ్ మోడ్లో ఉండేలా



చూసుకోవాలన్నారు.

**తహసిల్దార్ కార్యాలయం కోసం స్థల పరిశీలన**

చిన్నంబావి మండల తహసిల్దార్ కార్యాలయం కోసం మండల కేంద్రంలో కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రం కి సమీపంలో ఉన్న 19గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటుకు కావలసిన సదుపాయాలు, ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంగా నిర్మిస్తున్న అడ్డుకట్టల సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే తొలగించాలని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక నాయకులు కళ్యాణ్ రావు, జిల్లా వ్యవసాయధికారి ఆంజనేయులు గౌడ్, సివిల్ సప్లై అధికారి, కాశీ విశ్వనాధ్, డీసీ ఓ రాణి, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వరి ధాన్యం తేమ శాతం రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):
రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే



తేమ శాతం వివరాలు రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే తేమ శాతం వివరాలు రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు.ఖరీఫ్ 2025-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉ ండాలన్నారు. శిక్షణలో నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకున్న వారికి మాత్రమే కేంద్రాలను కేటాయించాలని, శిక్షణ పై ఆసక్తి లేని వారికి కొనుగోలు కేంద్రాలను కేటాయించవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యంలో తాలూ తరుగు లేకుండా రైతులకు సూచనలు చేయాలని, తాలు ఏమైనా ఉంటే క్లీనింగ్ యంత్రాల ద్వారా తొలగించాలని తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రైనింగ్ తీసుకున్న ఇంచార్జి లు, ఆపరేటర్ లు మాత్రమే సెంటర్ లలో కనిపించాలని, వేరే వ్యక్తులు ఉండడానికి వీల్లేదని ఆదేశించారు. హార్వెస్టర్లతో మాట్లాడి పంటలో గింజ పక్వానికి వచ్చినపుడే కోతలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హార్వెస్టర్లు పంట కోసేటప్పుడు బ్లోయర్ ఆక్టివ్ మోడ్లో ఉ ఒడేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయధికారి ఆంజనేయులు గౌడ్, సివిల్ సప్లై అధికారి, కాశీ విశ్వనాధ్, డీసీ ఓ రాణి,



తహసీల్దార్ మురళి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):
వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామానికి చెందిన జెనిల సాయిబాబా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. ఈ క్రమంలో తమకు మెరుగైన వైద్య చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత సరిపోవడం లేదంటూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని తమకు ఆర్థికపరమైన



సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించి రూ. 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసినీ గురువారం ఎమ్మెల్యే హైదరాబాద్ మాదాపూర్ లో గల తన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )
ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ఫలాలు అందరికీ అందజేస్తున్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ చెక్కులను ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆడ కూతురు కూడా సంతోషంగా



ఉండాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్న ప్రజా ప్రభుత్వాన్ని నిండుమనసుతో దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, చెన్నయ్య, యాదిరెడ్డి, వెంకటయ్య, కేశవులు మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెంబర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

– జిల్లా పరిషత్ సిఇఓ రవి



**హసన్‌పర్తి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా పరిషత్ సిఇఓ బి.రవి. గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడి, ఇండ్ల నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో హసన్‌పర్తి మండల ఎంపిడివో శ్రీమతి పి. సుమన వాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోరుక పూల, తాల్లపెల్లి రమేష్, గోపాల్, సౌరమ్ సుధాకర్, కొయ్యడ సునీల్, పంచాయతీ కార్యదర్శి హేమలత, కారోబార్ చాతల్ల సదానందం, లబ్ధిదారులు సూర రజిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, అక్టోబర్ 23 ప్రజాజ్యోతి :** బాదిత కుటుంబాలకు ఎల్లవేళలా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అందుబాటులో సహాయం చేస్తుందని ఎస్సార్ అర్ ఆదినేత శ్రీనివాస్ రెడ్డి అన్నారు గురువారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోచెడుపాక రేణుక ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయం ను వారికీ అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, గుడెల్లి వెంకటయ్య, బోయిని కుమార్, సంకినేని ఎల్లస్వామి, గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొ న్నారు.

## నమస్తే తెలంగాణ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

– పాలకుర్తి విజయ్‌కుమార్



**నల్లబెల్లి /అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి) :** నమస్తే తెలంగాణ పత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై జరిగిన దాడిని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్‌కుమార్ తీవ్రంగా ఖండిం చారు. వరంగల్‌లోని తన కార్యాల యంలో పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారిదిగా ఉండే మీడియా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమని, మీడియా కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటు చర్య అని పేర్కొన్నారు.

పత్రికల్లో వ్యతిరేక వార్తలు వచ్చినపుడు వాటికి ఆధారాలతో స్పందించడం ప్రజాస్వామ్య పద్ధతి అని, కాని మీడియాను బెదిరించడం లేదా దాడులకు దిగడం విచారకరమని అన్నారు. భావప్రకటన స్వేచ్ఛపై దాడి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని ఆయన స్పష్టం చేశారు. నమస్తే తెలంగాణ వరంగల్ యూనిట్ కార్యా లయంపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దాడికి ప్రేరేపించిన వారిని కూడా గుర్తించి చర్యలు చేపట్టాలని పాలకుర్తి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## శిశు గృహలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

– తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయోవృద్దుల సంక్షేమ శాఖ

**హనుమకొండ 23 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ హనుమకొండ పరిధిలోని శిశు గృహలో ఒప్పంద ప్రాతిపదికన నర్స్, చౌకిదార్ ఉద్యోగాల నియామకానికి అరులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలియచేసారు. అరత, అనుభవం, వయసు, తదితర పూర్తి వివరాలకు హనుమకొండ సుబేదారిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)జీ1, జీ2 బ్లాక్ లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబందిత దృవ పత్రాలు జత చేసి అక్టోబర్ 24 తేది నుండి అక్టోబర్ 31వ తేది లోపు కార్యాలయంలో సమర్పించాలని, అరులైన మహిళా అభ్యర్థులను మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని, నర్సు ఉద్యోగానికి 11,916/–లు, చౌకిదార్ కు 7944/– ల వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగ ప్రకటనను ఎలాంటి కారణాలు తెలుపకుండా రద్దు చేసే పూర్తి అధికారం జిల్లా కలెక్టర్, హనుమకొండ కు కలదని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి పేర్కొన్నారు.

# దళితుల భూములకు రక్షణ కల్పించాలి : ఎమ్మార్పీఎస్

- దళిత మహిళపై దాడి అమానుషం..!
- దాడి చేసిన భూ కబ్జాదారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి..
- ఓస్కుల నాగరాజు, ఓస్కుల అరుణ కుటుంబానికి న్యాయం జరగాలి...
- కమలాపూర్ లో ఎమ్మార్పీఎస్ నేతల ఆందోళన...
- న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ డిమాండ్...



**కమలాపూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 35 బి లో దళితుల భూములను కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మాణం చేపడుతున్న పచ్చిమట్ల సుధాకర్, పచ్చిమట్ల సునీత, కొలిపాక శంకర్, శనిగరపు భాగ్యమ్మ, బండ్ల వెంకటేశ్వర్లు, బండ్ల బిక్షపతి, పట్టెం శ్రీనివాస్, తరిగొప్పుల భద్రయ్య, పల్లవేణి లక్ష్మి లపై ఎస్సీ ఎస్టీ పరిరక్షణ చట్టం ప్రకారం అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిలువేరు సంపత్ మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 35 బి లో దళిత కుటుంబానికి చెందిన కీర్తిశేషులు. ఓస్కుల రాజీరు వంశస్తులైన హక్కుదారులు నాగరాజు,అరుణ భూమిని కబ్జా చేసి వేరే సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమంగా నిర్మాణం చేపడుతూ ఏలాంటి పర్మిషన్లు లేకుండా దౌర్జన్యంతో దళితులపై దాడికి పాల్పడుతున్న వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూములను కాపాడాల్సిన రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీఓ చేతన్ రెడ్డికి ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ నిర్మాణాల తొలగింపు పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 27, 28, 34 సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లు చేసుకొని 35 సర్వే నెంబర్లోకి చోచ్చుకొని వచ్చి దళిత మహిళల అరుణపై చెప్పుతో దాడి చేసి అవమానపరిచిన సదరు మహిళతో పాటు, భూమిని ఆక్రమించుకొని దౌర్జన్యానికి దాడులకు పాల్పడుతున్న వారిపై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూములను పరిరక్షించి దళితుల మానప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర్య ప్రజాస్వామ్యంలో నేటికీ దళితులపై దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన చెందారు. అధికారులు స్పందించి చొరబాటు దారులపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని లేదంటే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పుల్ల శోభన్ బాబు, కొలుగూరి కుమార్, బిఎస్పీ మండల అధ్యక్షుడు పేర్క శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శనిగరపు రవీందర్,చిలువేరు రవి, ఎల్కటి అనిల్, అంకిల సదానందం, మాట్ల కల్యాణ్,జూపాక ఇస్తారీ, జన్ను బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి

- అసత్య ప్రచారాలను ఎండగట్టాలి, - ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి,
- రాయపర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు దిశా నిర్దేశం - టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి





**రాయపర్తి అక్టోబర్ 23 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సోషల్ మీడియా సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని రాయపర్తి మండల సోషల్ మీడియ కోఆర్డినేటర్లకు,దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డికి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు శాలువాలతో ఘనంగా సత్కరించీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పై ప్రజల్లో వస్తున్న స్పందన మరియు పార్టీ బలోపేతం పై స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లుఅనుసరించవలసిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలు ఎండగట్టాలని, ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల గురించి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%ళి% నిజమైన లబ్ధిదారులకే పథకాలు అందిస్తుందని, ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఈ కార్యక్రమంలోతొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, రాయపర్తి టౌన్ కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్,మండల కోకోఆర్డినేటర్ గుగులోత్ వెంకన్న మరియు అన్ని గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో 'కొండా' జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి) :** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం, రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం నగరంలోని ఆటోనగర్ లోని అందుల పాఠశాలలో అంధ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండి అజీమ్ మాట్లాడుతూ కొండా మురళీధర్ రావు గతంలో ఈ అందుల పాఠశాలకు స్థలము మరియు భవనమును ఏర్పాటు చేయడం జరిగింది.

వారి పుట్టినరోజు వేడుకలను ఇక్కడ జరుపుకోవడం చాలా సంతోషకరం అన్నారు. వీరికి ఆ భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగిస్తూ భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మా దివ్యంగుల పక్షాన ఆ భగవంతున్ని కోరుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా రానున్న రోజులలో జిల్లాలో మా దివ్యాంగులకు ఒక కమ్యూనిటీ భవనమును ఏర్పాటు చేయాలని మరియు దివ్యాంగులకు కూడా రాజకీయ అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా వారిని కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి మహేందర్, రాష్ట్ర కోశాధికారి బైల గోపి, దీకొండ సాయిరామ్, చెన్నూరి మహేష్, పోరండ్ల సంపత్ మరియు అందుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు 50 మంది అంద విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# 42వ డివిజన్లో ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు

- పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్
- పోచమ్మ మైదాన్ సెంటర్లో గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో 42వ డివిజన్ పారిశుధ్య కార్మికులకు బెడ్ షీట్ ల పంపిణీ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి) :** బడుగు బలహీన వర్గాల నాయకులు మాజీ ఎమ్మెల్సీ, కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. స్థానిక బొడ్రాయి (నెహ్రూ సెంటర్) వద్ద కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం, సీనియర్ నాయకురాలు మంతెన సునీత మరియు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేకు ను కట్ చేసి పండ్ల పంపిణీ చేసినారు. అనంతరం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో 42 వడివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు గోపాల నవీన్ రాజ్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మరియు పార్టీ నాయకులతో కలిసి బెడ్ షీట్లను పంపిణీ చేసినారు.

ఈ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొలుగొడ్డు అనిల్, ఆవునూరి కుమార్, కర్ర కుమార్, జినుక రమేష్, మజ్జిగ తిరుమల్, పాలకుర్తి సుమన్, వనం వేణు, శంకేసి అనిల్, విలాసాగరం శ్రీనివాస్, సయ్యద్ బషీర్, పోషాల మల్లికార్జున్, వలుపదాసు కృష్ణ, కంచ మల్లయ్య, పాల రంజిత్, ఉప్పునూతల శివ, చిట్ల హేమలత, గుండు శ్రీనివాస్, కానుగంటి సహదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ప్రాకారం పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులలో వేగం పెంచి,నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర,ఆర్ అండ్ బి ఈఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని,నాణ్యత లోపించకుండా స్టీల్,సిమెంట్ తో పుట్టింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ,ఆర్డీఓ వెంకటేష్ ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్,ఎండోమెంట్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులకు ఓపెన్ హౌస్ నిర్వహించిన పలిమెల పోలీస్

– పలు అంశాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ రమేష్



**పలిమెల అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన కేజీబీవీ విద్యార్థినిలకు గురువారం రోజున ఓపెన్ హౌస్ ను పలిమెల పోలీసులు నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భం గా ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పంకెన కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని లకు ఓపెన్ హౌస్ నిర్వహించి దానిలో భాగంగా పోలీస్ స్టేషన్లో పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్, డయల్ హండ్రెడ్, రికార్డ్ మేనేజ్మెంట్, సైబర్ క్రైమ్ తో పాటు పలు అంశాలపై సరళమైన పద్ధతిలో విద్యార్థిని లకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయి నీలు, విద్యార్థినీలు, పలిమెల పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు

– జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి జన్మదిన వేడుకలు గురువారం నగరంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మన్ శామంతుల శ్రీనివాస్ పర్యవేక్షణలో మణికంఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, అనాథలు, వృద్ధులకు, పాదచారులకు భోజనం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి అయిన కొండ మురళి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం శ్రమించే మణికంఠ ఫౌండేషన్‌కు తన సంపూర్ణ సహకారం అందిస్తానని శ్రీనివాస్ తెలిపారు.


## విద్యార్థులకు నేరాలపై అవగాహన కల్పించిన మట్వాడ పోలీసులు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** నగరంలోని మట్వాడా పోలీస్ స్టేషన్లో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం మాంటిసోరి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ మరియు నేరాలు, కేసుల గురించి అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ లో సన్నిహిత విధులు, కేసుల విచారణ, రికార్డుల నిర్వహణ, చిన్నపిల్లలపై లైంగిక వేధింపుల కేసుల విషయాల గురించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించారు. అలాగే పోలీసుల విధులు, డయల్ 100, కాల్ 181, పోలీస్ స్టేషన్లో ఉండే లాకప్ మరియు ఇతరాత్ర విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, టీచర్స్, మరియు మట్వాడ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హలవత్ రమేష్‌ను ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

– బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 23 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏ కే తండా గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్ అనారోగ్యంతో హన్మకొండ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి ఎస్సార్ అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు,లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు చందు రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటరాములు

చింతపల్లి అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్(సిఐ)ని మర్యాదపూర్వకంగా కలసిన వ్యాపారవేత్త,బిఆర్ఎస్ నాయకులు వరికుప్పల వెంకటరాములు.



గురువారం నాడు వ్యాపారవేత్త వరికుప్పల వెంకట్రాములు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ)రాజుని మర్రిగూడ పోలీస్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా వెంకటరాములు మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని పార్టీలకు అతీతంగా వచ్చిన పిర్యాదులను సమన్వయంతో పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర చరిత్రలో చారిత్రాత్మక ఘట్టంగా జాబ్ మేళ



కోదాడ టౌన్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి): హుజుర్నగర్ లో ఈ నెల 25న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు ప్రతిష్టకంగా నిర్వహిస్తున్న జాబ్ మేళ ను కోదాడ నియోజక వర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలనీ టీపీసీసీ డెలిగేట్ సీహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు.పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఎస్సీ సిఎల్ డిట్ల సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ఉన్న 150 ప్రతిష్టాత్మక సంస్థ లు రెండు నుండి ఐదు వేల వరకు ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ పూర్తి చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు.నిరుద్యోగులు క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోని, ఐదు సెట్లు రెస్యూమ్ తో హాజరు కావాలని కోరారు. మేళ కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత బస్సు, భోజన సదుపాయం ఉందన్నారు. జాబ్ మేళ రాష్ట్రం చరిత్రలో లో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందన్నారు.

## 25న హుజూర్నగర్ జాబ్ మేళాను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు**

మునగాల అక్టోబర్ 23 ప్రజా జ్యోతి: ఈనెల 25-10-2025 న హుజూర్నగర్ లో తలపెట్టిన మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఈనెల 25 న రాష్ట్ర భారీ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , మరియుగౌరవ కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో 150 కంపెనీ ల చే నిరుద్యోగ యువత కు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే బృహత్తర సంకల్పం తో చేపడుతున్న కార్యక్రమలోమెగా జాబ్ మేళా ని నిరుద్యోగ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలకాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలే సామిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తక్కెలపాటి సాయి, మండల కార్యదర్శి పనస విజయ్, మండల మైనార్టీ నాయకులు పాషా, కోట ప్రవీణ్, జావిద్, జునీదు, రెహమాన్ ,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుంది

**డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజాహర్**

భువనగిరి,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని యాదాద్రి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ జ్యోత్స్యం చెప్పారు.ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో,గెలవ బోతున్నారని రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన 6గ్యారంటీ లే గెలిపిస్తాయని అన్నారు. అదే విధంగా,గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎటువంటి,అభివృద్ధికి నోచుకోలేదని,కాంగ్రెస్ పార్టీ గతంలో పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిందని గుర్తు చేసారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతు న్నాయని సన్న బియ్యం ద్వారా పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు అలాగే ఉచిత బస్సు ప్రయాణము మహిళలకు ఎంతో,ఉపయోగకరంగా ఉందని దానితో పాటు రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లు పేదలకు ఒక వరం లాగా ఉందని అన్నారు. దానితో ప్రజలు ఈరోజు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని పేదలను మోసం చేసిందని అన్నారు. రాష్ట్రం లో అనేక సంక్షేమ పథకాలు రావడం వలన ప్రజలకు ఖచ్చితంగా కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు.

# పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్డేట్ చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి**

నల్గొండ అక్టోబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్డేట్



చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి చెప్పారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, చౌడంపల్లి వద్ద ఉన్న వరమహాలక్ష్మి జిన్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి సందర్శించారు. నల్గొండ జిల్లాలో ఈ వానాకాలం పత్తి ఉత్పత్తి, జిన్నింగ్ మిల్లులు, అమ్మకాలు, తదితర విషయాలను ముందుగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల పత్తి రైతులు ఉన్నారని, నల్గొండ జిల్లాలో 2.77 లక్షల మంది పత్తి రైతులున్నట్లు సమాచారం ఉందని డైరెక్టర్ తెలిపారు. అయితే పత్తి అమ్మకాలకు ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉన్నందున తప్పనిసరిగా పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్డేట్ చేయాల్సి ఉందని అన్నారు. జిల్లా లోని పత్తి రైతుల మొబైల్ నెంబర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని చెప్పారు. అలాగే జిన్నింగ్ మిల్లులు డాష్ బోర్డు నిర్వహించాలని, రోజు వారిగా ఎంతమంది రైతులు పత్తిని మిల్లులకు తీసుకొస్తున్న వివరాలు, అలాగే రాబోయే వారం రోజుల్లో మిల్లులకు వచ్చే పత్తి రైతుల వివరాలన్నిటిని నమోదు చేయాలన్నారు. చరవాణి అప్డేట్ చేసిన రైతు ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలన్నింటిని ఆటోమేటిక్ గా సాఫ్ట్ వేర్ లో అప్డేట్ అయ్యే విధంగా సీసీఐ సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరిగిందని, అందువల్ల పత్తి రైతుల వివరాలన్నీ అప్డేట్ చేయాలని చెప్పారు. అలాగే వ్యవసాయ శాఖ తరఫున ఒక వ్యవసాయ అధికారిని అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద నియమించాలని, ఏదైనా కారణం చేత మిల్లుకు పత్తి వచ్చిన రోజు కొనుగోలు చేయనట్లయితే మరుసటి రోజు లేదా రెండవ రోజు రైతు అక్కడే ఉండి అమ్ముకునేందుకు వీలుగా వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వరమహాలక్ష్మి కాటన్ మిల్లుకు



పత్తి తీసుకువచ్చిన రైతులతో ముఖాముఖి మాట్లాడారు. తేమ, నాణ్యత పరిశీలించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రైతులు నాణ్యత ప్రమాణాలతో పత్తిని మిల్లులకు తీసుకురావాలని, నాణ్యత ప్రమాణాల విషయమై సిసిఐ లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ ఆదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# యుద్ధప్రాతిపదికన జాబ్ మేళా ఏర్పాట్లు

**యువత భారీ సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

హుజూర్ నగర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి): జాబ్ మేళాకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయని యువత భారీ



సంఖ్యలో పాల్గొని ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.ఈ నెల 25 శనివారం హుజూర్ నగర్ పట్టణం లోని పెరల్స్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ లో నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పి కే .నరసింహ తో కలిసి ఆయన పర్యవేక్షించారు.కంపెనీల వారీగా స్టాల్స్ కేటాయింపుల వివరాలను అందజేయాలనీ సింగరేణి ప్రతినిధి చందర్ ను కలెక్టర్ ఆదేశించారు.రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద అభ్యర్థులు ఎక్కువగా నిలబడకుండా రంగాల వారీగా ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ , స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న వెంచర్ లను పరిశీలించి పార్కింగ్ ఏర్పాటు చేసి కుర్చీలు ఏర్పాటు చేయాలని, రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద, భోజనాల వద్ద ఎవరికీ అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చూసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు సూచించారు. జాబ్ మేళా ప్రాంగణానికి అప్రోచ్ రోడ్లను వేయాలని, మొబైల్ టాయిలెట్స్, అభ్యర్థుల సౌక్యార్థం జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ని, వర్షం కురిసిన వాటర్ ప్రూఫ్ టెంట్ లను జాబ్



మేళా ప్రాంగణం,స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి , ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ,డి ఎస్ పి ప్రసన్న కుమార్,సింగరేణి ప్రతినిధి చందర్,జిల్లా ఉపాధి కల్పనాధికారి శంకర్, జి ఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,సరోత్తం రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, చింతల లక్ష్మి నారాయణ రెడ్డి దొంగరి వెంకటేశ్వర్లు,గెల్లి రవి,తన్నీరు మల్లిఖార్జున్, పోతు భాస్కర్,కలెక్టర్ వెంట ఉన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహా స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ అక్టోబర్ 23(ప్రజాజ్యోతి ప్రతినిధి): మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో నవంబర్ 1 వ తేదీ నుండి 5 వ తేదీ



వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్, కరపత్రం ను స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ను ఆయన నివాసంలో ఆలయ అధికారులు గురువారం కలిసి ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు, ధర్మకర్తల, ఆలయ పండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాద వితరణ

అనంతగిరి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు



నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పదిహేడవ (17) రోజు గురువారం సుమారుగా 500 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు. గురువారం దాతలుగా శాంతినగర్ మాజీ సర్పంచ్ బద్దం పుల్లారెడ్డి,యశోద మరియు వారి కుమారుడు బద్దం కోటిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వ్యవహరించినారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ కు సహకరించిన దాతలు పై అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ఉండాలని ఆయన ప్రార్థించారు

ఈ కార్యక్రమంలో బద్దం పుల్లారెడ్డి,ఉపేందర్ రెడ్డి, హబీబ్,పి. వీరయ్య,యరసాని కుమార్,పాలిక నరసింహారావు, కే.కిషన్ రావు, గోళ్ళ పిన్నయ్య, గాదం శ్రీను, తోకల మహేష్ ,తదితరు లు పాల్గొన్నారు

## ఆదివాసీల అవతారం ఎత్తిన ఎమ్మెల్యే బిఎల్ ఆర్ దంపతులు

**వినూత్నరీతిలో 32వ పెల్లిరోజు వేడుకలు .. వైరల్ గా మారిన వీడియో**

మిర్యాలగూడ, అక్టోబర్ 23,( ప్రజాజ్యోతి ): వినూత్న కార్యక్రమాలతో తరుచూ వార్తల్లో



నిలిచే వ్యక్తి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బి ఎల్ ఆర్ ).తమ 32వ పెళ్లిరోజు వేడుకలను ఆదివాసి గూడెం లో వారి సంప్రదాయ రీతిలో జరుపుకొన్న వీడియో ఇప్పుడు మిర్యాలగూడ లో వైరల్ అయ్యింది. సామాజిక సేవతో అత్యంత ప్రజాదరణ పొంది, ఆపై ప్రజా నాయకుడిగా గెలుపొందిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతూ ఉంటారు. సమాజానికి ఎంత విలువ ఇస్తారో, తన నిర్ణయాలను గౌరవించే కుటుంబానికి అంతే విలువ ఇస్తారు ఎమ్మెల్యే. కష్టసుఖాలలో తన వెన్నంటే నడిచిన జీవిత భాగస్వామి మాధవి ముచ్చట తీర్చేందుకు తమ 32 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి అడవి బాట పట్టారు.విశాఖ సమీపం లోని ప్రకృతి రమణీయత అలరారుతున్న అరకు



ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసీల గూడెం లో పెళ్లిరోజు వేడుకలు వారి సాంప్రదాయ రీతిలో జరుపుకున్నారు. జనాలను పాలించే ఏలిక తమ గూడెనికి రావటంతో ముచ్చటపడ్డ గిరిజనులు భేరీలు మోగించి, సాంప్రదాయ రీతిలో నృత్యాలు చేస్తూ వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం తమ ఆచార సాంప్రదాయాల ప్రకారం ఆదివాసీలుగా ఎమ్మెల్యే దంపతులను అలంకరించి ముస్తాబు చేశారు. ఆపై వివాహ వేడుకల తంతు గిరిజన సాంప్రదాయం లో నిర్వహించారు. అనంతరం ఆదివాసిలతో కలిసి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాధవి దంపతులు సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ ముచ్చటని వీడియో తీయగా



దానిని ఎమ్మెల్యే అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది.హంగు ఆర్భాటాలకు దూరంగా గిరి ప్రాంత ఆదివాసీలతో కలిసి పోయిన ఎమ్మెల్యే పై నేటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కాసోజు శంకరాచారి

చిట్యాల అక్టోబర్22(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన గంజి క్రాంతి కుమార్ (34) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్దివదేహానికి సీనియర్ పాత్రికేయులు కాసోజు శంకరాచారి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ క్రాంతి మృతి చాలా బాధాకరమని అన్నారు యువత సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలి కానీ బలవన్మరణాలకు పాల్పడకూడదు. యువత దేశానికి వెన్నెముక అలాంటి యువత ఇలా విగత జీవులుగా మారడం విచారకరం క్రాంతి కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్ల ప్రవీణ్ రెడ్డి, కర్నాటి శివకృష్ణ ఆవుల శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ మిర్యాల నరేష్, వడ్డగాని సైదులు మిరియాల మల్లికార్జున్ మిషన్ నగేష్ వీరమల్ల శ్రీనివాస్ బొబ్బలి నరసింహ, శ్రీరామోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**మాక్లూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం, అరటి పండ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. బాలికలకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, ఇతర మెటీరియల్ పంపిణీ జరిగిందా అని వాకబు చేశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కాగా, పాఠశాలలో తుది దశలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయించాలని ఏ.ఈ ఉదయ్ కిరణ్ కు సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**సదాశివనగర్, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సదాశివనగర్ సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు అన్నారు. గురువారం సొసైటీ ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ కమలాకర్ రావు మాట్లాడుతూ.. రైతులు పండించిన మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాలుకు 2400 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, తాసిల్దార్ సత్యనారాయణ, సొసైటీ సీఈవో విగ్నేష్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## గోరక్షక్ కార్యకర్తపై కాల్పులు జరిపిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

– కామారెడ్డి జిల్లా గోరక్ష ప్రముఖ్ తులసీదాస్



**ఎల్లారెడ్డి, అక్టోబర్– 23(ప్రజా జ్యోతి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం వద్ద గోరక్షక్ కార్యకర్త సోను అలియాస్ ప్రశాంత్‌పై గన్‌తో కాల్పులు జరపిన ఎంఐఎం పార్టీ కి చెందిన నిందితుడు ఇబ్రహీం పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా గోరక్షక్ ప్రముఖ్ తులసీదాస్ డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా అక్రమ గోవుల తరలింపు మరియు గోవధ గుండాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్‌లో మాత్రమే కాకుండా, వివిధ జిల్లా, మండలాల్లో అక్రమంగా గోవులను తరలిస్తూ గోవధకు పాల్పడుతున్న ఇటువంటి గుండాలు అనేకమంది తయారవుతున్నారని. ఇలాంటి వారి పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. గతంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులకు నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోక వారి పై పిచ్చివాళ్లు అని ముదిరించి, కేసులు కొట్టివేయడానికి గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని. ఇప్పుడు ఈ ప్రభుత్వం అటువంటి చర్యలకు పునరావృత్తం చేస్తే, హిందూ సమాజం ఊరుకునేది లేదు అని స్పష్టం చేశారు. లేనియెడల, హిందూ సంఘాలు అన్నీ కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని అని హెచ్చరించారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

– ఎస్సై భువనేశ్వర్





**రామారెడ్డి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా రామారెడ్డి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినిలకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత పెడదారి పడకుండా, సమాజంలో సత్ప్రవర్తనతో, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ కు కట్టడి ఏ విధంగా చేయాలో డ్రగ్స్ వల్ల యువత ఎలా చెడిపోతున్నారు. డ్రగ్స్ ను నిర్మూలించడానికి తగిన చర్యల గురించి కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశానుసారం వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్,అధ్యాపక బృందం, రామారెడ్డి ఎస్ఐ భువనేశ్వర్, పోలీస్ సిబ్బంది. పాల్గొనడం జరిగింది. వ్యాసరచన పోటీలో భాగంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.

## తల్లి బిడ్డకు పోషణ ఆహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటుంది

– ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి – నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే భూపతి రెడ్డి







**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 23 (ప్రజాజ్యోతి) :** తల్లి బిడ్డకు సరైన పోషణతో ఆహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. గురువారం గుండారం గ్రామంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, తల్లులు, చిన్నారులకు గుడ్లు, పాలు, బాలామృతం, స్నాక్స్ వంటి నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేస్తోందని చెప్పారు. సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 33 అంగన్వాడి భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాత భవనాలకు మరమ్మత్తులు, లైటింగ్, బాత్రూములు, వంటగదుల సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు పంపించామని, త్వరలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మినీ అంగన్వాడి సెంటర్లలో పనిచేస్తున్న టీచర్లను అప్గ్రేడ్ చేసి సమాన వేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నర్సరీ తరగతులను ప్రారంభించబోతోందని, నర్సరీ నుండి నాలుగవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలతో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. తరువాత పోషకాహార పదార్థాలు తయారు చేసిన అంగన్వాడి టీచర్లకు బహుమతులు ప్రధానం చేశారు. గర్భిణీల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని పండ్లు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్ , ఐసీడీఎస్ పీడీ రసుల్ బీ, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆధారాలతో పక్క తవ్వ పట్టిస్తున్న ఇందిరమ్మ ఇల్లు



**ఇందల్వాయి, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి) :** ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామానికి చెందిన కొండ సవిత భర్త.నారాయణ ఇంటి నెంబర్ 1-2-4/1/1 గల 15 సంవత్సరాల క్రితం గత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇల్లు ఇచ్చినప్పటికీ మళ్లీ ఇందిరమ్మ ఇల్లు పేరిట అధికారులను తప్పు ద్రోవ పట్టించి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించుకొని లింగాపూర్ గ్రామానికి చెందినా కారబర్ రవి అతనికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇల్లు ఉన్నప్పటికీ నూతనంగా ఇందిరమ్మ పేరిట మరో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. అరులైన వారికి ఇపించాల్సింది పోయి తన సొంత స్వలభాలకు పోయి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారాన్ని చేతిలోకి తీసుకొని ఇందిరమ్మ ఇల్లును నిర్మిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను క్యాన్సల్ చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు తెలిపారు. అరులను అనరులను చూసే. అధికారులే ఇట్లా తప్పులు చేస్తే పేదవారి పరిస్థితి ఏంటిది. అని ప్రజలు వాపోతున్నారు గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తూ. పేదవారిని వదిలిపెట్టి తన సొంత లాభానికి చూసిన. కారోబార్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు పేదింటి వారి కల నెరవేస్తానని ఓవైపు రేవంత్ రెడ్డి అంటూనే ఉన్నారు. ఇలా అధికారులు సీఎం మాట కూడా వినకుండా అధికారులు కుమ్మక్కై. కొందరి రాజకీయ నాయకుల అండదండలు చూసుకుని ఈ విధంగా చేయడం సిగ్గుచేటని ప్రజలు అంటున్నారు ఇకనైనా పేదవారిని గుర్తించాలని ప్రజలు. వాపోతున్నారు. పూర్తిగా ఇల్లు లేని వారి పరిస్థితి ఏంటో వేచి చూడవలసిందే.?

## అన్యమతస్తులకు టెండర్ రద్దు చేయాలి

విశ్వహిందూ పరిషత్ డిమాండ్



**రామారెడ్డి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్న పల్లి – రామారెడ్డిలో దక్షిణ కాశీగా పిలువబడుతు ప్రఖ్యాతి గాంచిన శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానంలో టెండర్ ప్రక్రియను క్రిస్టియన్ కు అప్పచెప్పడంను విశ్వహిందూ పరిషత్ ఖండిస్తూ గత మూడు నెలల క్రితం ఆలయ కార్యనిర్వహణ అధికారి బుర్ల ప్రభు గుప్తా కి మిగతా అధికారులకు ఈ విషయం పై చర్చించి ఆ యొక్క దుకాణ సముదాయ టెండర్ ను క్యాన్సల్ చేసి హిందువులకు ఇవ్వాల్సిందిగా విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేయడం జరిగింది. అలాగే వినతిపత్రం కూడా తగు చర్యల నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఆలయ నిర్వాహణ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గురువారం ఎండోమెంట్ కమిషనర్ విజయ రామారావు ను కలిసి ఇట్టి విషయంపై చర్చించి తగు చర్యలు తీసుకోగలరని, హిందూ ఆలయాలలో అన్యమతస్తుల టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క విషయంపై చర్యలు తీసుకున్నట్లయితే శ్రీ కాలభైరవ స్వామి భక్త జన బృందం, ఇరు గ్రామస్తులు, విశ్వ హిందూ పరిషత్, హిందూ సోదరి సోదరులతో అతిపెద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇందూర్ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ, కామారెడ్డి జిల్లా కోశాధికారి అమ్ముల శ్రీనివాస్, జిల్లా సహకార్య దండబోయిన గంగాధర్, కామారెడ్డి జిల్లా బజరంగ్దళ్ సహ సంయోజక్ కడెం సాయి కుమార్, రామారెడ్డి ప్రకండ కార్యదర్శి కోటూరి విజయకుమార్, బజరంగ్ దళ్ దండబోయిన హరీష్, పాల్గొన్నారు.

## ఇస్రో సందర్శనకు ఎంపిక



**రామారెడ్డి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో ఇస్రో సందర్శన ఎంపిక పోటీలలో రామారెడ్డి మండల కేంద్రంలోని గిద్ద గ్రామం జిల్లా పరిషత్ ఉన్నాత పాఠశాల విధ్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఇస్రో సందర్శనకు ఎంపిక కావడం జరిగింది. గిద్ద పాఠశాల విద్యార్థిని నిహారిక ఎంపిక పట్ల హెడ్మాస్టర్ కన్నయ్య, ఉపాధ్యాయ సిబ్బంది. మరియు గ్రామస్థులు అభినందించారు.

## బీబీపేటలో మోంటెక్స్ టెస్ట్



**బీబీపేట మండల్ ప్రజాజ్యోతి అక్టోబర్ 23 :** బీబీపేట మండల కేంద్రంలో గురువారం రోజున ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు సూపర్వైజర్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల ద్వారా ముదిరాజ్ వాడ అంగన్వాడి సెంటర్లో నిర్వహించినటువంటి హెల్త్ క్యాంపులో భాగంగా మండల ప్రజలకు క్షయ వ్యాధి లేదా టీబీ వ్యాధి సంబంధించినటువంటి ఇన్ఫెక్షన్ వ్యక్తి యొక్క శరీరం లోపల ఉన్నదా లేదా అని తెలుసుకోవడానికి సంబంధించినటువంటి చిన్న ఇంజక్షన్ టెస్ట్ డోస్ ద్వారా నిర్ధారించబడుతుంది. ఈరోజు 60 మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిబిపేట వైద్యాధికారిని డాక్టర్ శిరీష మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రమీల హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి టిబి సూపర్వైజర్ శ్యామ్ కుమార్ మరియు ఆరోగ్య కార్యకర్తలు సువర్ణ,సుశీల, పుష్ప,హరి ప్రసాద్ మరియు ఆశా కార్యకర్తలు మరియు మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేసినారు.

## కామారెడ్డి జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (కాస్) ఆధ్వర్యంలో గల ఓల్డ్ ఇంజనీర్ కాలేజ్‌లో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడానికి నిర్ణయించినందున ఇంజనీరింగ్ కాలేజ్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించి,, అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, టాయిలెట్స్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చిమొక్కలు పూర్తిగా తొలగించాలని, అవసరమైన చోట ఫ్లోరింగ్ చేయించాలని, గదులు శుభ్రతతో పాటు, మరమ్మత్తులు చేయించి అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసి సైన్స్ మ్యూజియం విజయవంతం చేయాలని సంబంధిత అధికారులు మున్సిపల్, పంచాయితి, ప్రిన్సిపల్ ను ఆదేశించారు. జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడం తోపాటు శాస్త్రీయ వైఖరులు అభివృద్ధి చెందుతాయని విద్యార్థులు,యువత ప్రజలకు విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి , డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రభాకర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అధికారులు స్థానిక మండల రెవెన్యూ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విశ్వవిద్యాలయంలోని పీజీ పరీక్షల టైం టేబుల్ విడుదల




**నిజామాబాద్ రూరల్, అక్టోబర్, 23 (ప్రజాజ్యోతి) :** డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని,పీజీ (ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్) (ఏపీఈ & ఐపిసిహెచ్) ఏడవ మరియు తొమ్మిదవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు 31-అక్టోబర్ నుండి 06-నవంబర్2025 వరకు నిర్వహించబడతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే.సంపత్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

## మాజీ సర్పంచ్ పాడే మోసిన మోసిన తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్



**నిజామాబాద్ రూరల్, ఆగస్టు, 23 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం హుస్సేన్ నగర్ మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం అంతక్రియలో పాల్గొని పాడేమోసిన తెలంగాణ రాష్ట్ర ఉడుకు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాన్ అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి నాయకులు గంగారెడ్డి శ్రీనివాస్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిరికొండ మండలంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పర్యటన



**నిజామాబాద్ రూరల్, అక్టోబర్, 23 (ప్రజా జ్యోతి) :** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండ లంలో నేడు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమా లలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి తెలిపారు. కొండూరు లో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, సిరికొండలో సొసైటీ ఆధ్వర్యంలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారు. 2 కోట్లతో జినిగాల శాంతినగర్ మధ్య ఆర్ అండ్ బి రోడ్డు కు భూమి పూజ చేస్తారని ఆయన ప్రజా జ్యోతి విలేకరితో తెలిపారు. మండలంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని రవి తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రైతులకు పసుపు పంటపై అవగాహన కల్పించారు



**కమ్మర్ పల్లి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** కమ్మర్‌పల్లి మండలంలోని పసుపు పరిశోధన కేంద్రంలో గురువారం రోజు పసుపు పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా మహానంది ప్రాంతానికి చెందిన సుమారు 40 మంది రైతు సోదరులు స్పైస్ బోర్డు ఆధ్వర్యంలో పసుపు పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని అధికారులు పసుపు పంటపై జరుగుతున్న వివిధ పరిశోధనలు, ఆధునిక సాగు పద్ధతులు,పసుపు రకాల ప్రదర్శన (ఎగ్జిబిషన్), మరియు పంట ఉత్పత్తి పెంపు పద్ధతుల గురించి రైతులకు వివరించారు.పసుపు ప్రాసెసింగ్‌కు ఉపయోగించే యంత్రాలను కూడా ప్రత్యక్షంగా చూపించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పసుపు పంట సాగులో నూతన సాంకేతికతలు, వ్యాధి నివారణ చర్యలు, మార్కెట్ అవకాశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. రైతులు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ,తాము నేర్చుకున్న అంశాలను తమ ప్రాంతంలో అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన కేంద్రం అధికారులు,స్పైస్ బోర్డు ప్రతినిధులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలలి -ఎంపీడీవో



**కమ్మర్ పల్లి,అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** కమ్మర్ పల్లి మండల పరిధిలోని హసకొత్తూర్,చౌట్‌పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో రాజ్ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడికి గృహం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం చేయకుండా పనులను వేగవంతం చేయాలి. నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదు,అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏ ఈ, ఇందిరమ్మ పథకం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో అధికారులు ప్రతి గ్రామంలోని పనులను స్వయంగా పర్యవేక్షించి, సమయానుకూలంగా పూర్తి చేయాలని సూచించారు.

## పేదరిక నిర్మూలనకు జిఎంఆర్ ఫౌండేషన్ కృషి

**ఖేడ్ ప్రాంత ప్రజల క్షేమంమే నా సంకల్పం: గుల్లపు మచ్చేందర్**

నారాయణ ఖేడ్, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):
నారాయణఖేడ్ ప్రాంతంలో పేదరిక నిర్మూలనకు జిఎంఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ తెలిపారు. నా లక్ష్యం" విద్య వైద్యం పరిశ్రమలు ఏర్పాటు కోసం కృషి ఉంటుందని గుల్లపు మచ్చేందర్ తెలిపారు. సమాజ హితమె నా అభిమాతం అన్నారు.విద్యలో వెనుకబడ్డ ఈ నారాయణఖేడ్ ప్రాంతాన్ని ముందు వరుసలో నిలుపుటకు ప్రయత్నిస్తానన్నారు. సామాన్య ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించడానికి నిత్యం కృషి చేస్తానన్నారు. వలసలు నివారణ కోసం నారాయణఖేడ్ ప్రాంతంలో పారిశ్రమల హబ్ కు కృషి చేస్తానన్నారు. సమాజం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, అణగారిన వర్గాలకు న్యాయమైన మార్పు కోసం కృషి చేస్తానన్నారు. సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, విద్యా విస్తరణ, ప్రజలలో అవగాహన కల్పించడం వంటి మార్గాల్లో పెద్ద మార్పు కోసం నిత్యం కృషి చేస్తానన్నారు. సమాజ సేవ, పేదరిక నిర్మూలన కోసం జిఎంఆర్ ఫౌండేషన్ స్థాపించనన్నారు.నిత్యం నిరుపేద కుటుంబాల్లో వెలుగు నింపడానికి తన సంస్థ పని చేస్తుందని తెలిపారు.జిఎంఆర్ ఫౌండేషన్ పేరుతో నారాయణఖేడ్ ప్రాంతంలో మర్రి విత్తనం వేశానని,, ప్రజల ఆశీస్సులతో మహా వృక్షంల తయారై నారాయణఖేడ్ ప్రాంత ప్రజలకు చల్లని నీడ, సహజవాయువు, అలదకరమైన వాతావరణం పచ్చదనానికి ప్రకృతి అభివృద్ధికి ప్రతిరూపం లా, ప్రశాంతతకు, ధ్యానానికి ఆత్మధైర్యానికి , జ్ఞానం వృద్ధి చెందడానికి తన వంతు ఎప్పుడు కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు.



## పీచేర్యాగడి ఉన్నత పాఠశాలకు సైన్స్ పరికరాల అందజేత

జహీరాబాద్, అక్టోబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్)
జహీరాబాద్ నివాసి హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న ఈ ప్రవీణ్ కుమార్ పీచేర్యాగడి ఉన్నత పాఠశాలకు 28 వేల రూపాయల సైన్స్ పరికరాలను



అందజేయడం జరిగింది. ఈ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ఫిజిక్స్ బోధిస్తున్న పద్మయ్య విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలు సులభంగా అర్థం చేసుకోవడానికి సైన్స్ పరికరాలు కావాలని తెలియజేసారని వారి కోరిక మీరకు ఈ పరికరాలు పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ పరికరాలు ఉపయోగించుకుని పాఠాలు బాగా అర్థం చేసుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు రజని దేవి మాట్లాడుతూ శ్రీ ప్రవీణ్ కుమార్ అందజేసిన మెటీరియల్ తో విద్యార్థులు ప్రయోగాలు చేస్తూ విద్యను అభ్యసిస్తారని ప్రవీణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రవీణ్ కుమార్ ని పాఠశాల బృందం శాల్ మరియు పూలదండలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల తోపాటు ఉపాధ్యాయులు శ్రీ గురు లింగయ్య, వలి, ఎల్సి, స్వాతి, శరణప్ప, కుమారి హెప్సిబా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ సేవతోనే జీవితానికి పరమార్థం

**అన్నదానం రక్తదానం కోసం కృషి: డాక్టర్ ఓంప్రకాష్**

నారాయణఖేడ్, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):
మానవ సేవతోనే జీవితానికి పరమార్థం సిద్ధిస్తుందని , అన్నదానం రక్తదానం కోసం కృషి చేస్తానని డాక్టర్ డి. ఓంప్రకాష్ తెలిపారు.అన్నదానం, రక్తదానం



భక్తిలో ఒక భాగమని, నా సంకల్పం మానవ సేవతోనే జీవితానికి పరమార్థం లభిస్తుందని డాక్టర్ డి. ఓంప్రకాష్ గురువారం తెలిపారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న డాక్టర్ డి. ఓంప్రకాష్ ని నారాయణఖేడ్ పట్టణంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ డిగ్గే బాబు మాట్లాడుతూ..డాక్టర్ ఓంప్రకాష్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని, అన్నదాన కార్యక్రమాలు, రక్తదానం, మానవ హక్కుల పరిరక్షణ, సేవా కార్యక్రమాలతో పాటు అన్ని రంగంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. నారాయణఖేడ్‌లో సామాజిక సేవ అనగానే గుర్తుకొచ్చేది ఓంప్రకాష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ ఆనంద్, ఖైసార్, సురేష్ గౌడ్, పందరి, రాహుల్, నవీన్, రాకేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నంగునూరు అక్టోబర్ 23 ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన పెంబర్తి కొమురవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబం నిరుపేద కుటుంబం అని గ్రామస్తులు తెలపగా వెంటనే స్పందించి మృతురాలు కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి గురువారం నాడు 5000 రూపాయల ఆర్థిక సహాయంను అందజేయడం జరిగింది నలుగురు కూతుర్లు కలిగి ఉన్నారు కష్టకాలంలో మానవతా దృక్పథంతో నిరుపేదలకు చేయూతని ఇవ్వడంతో యాదవ సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల గుండెల్లి యాదయ్య గుండెల్లి పెద్దాపురం బండి మల్లేశం కాయిత కృష్ణమూర్తి పెంబర్తి శంకరయ్య కోడల రమేష్ చెరువు సత్యనారాయణ ఉడుత నవీన్ గుండెల్లి సంపత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు



# పల్లెల్లో బెల్ట్ దందా..

**ఏరులై పారుతున్న మద్యం**

**మద్యం మత్తులో చిత్తవుతున్న ప్రజలు**

**గ్రామాలను మత్తులో ముంచేస్తున్న బెల్ట్ షాపులు**

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**



అల్లాదుర్గం. ఊర్లలో ఏరులై పారుతున్న మద్యం'ఏదైనా గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఉంటుందో లేదో కానీ, బెల్ట్ షాపులు లేని గ్రామాలు ఉండకపోవచ్చు. పల్లె పల్లె నా పల్లెలు వెలిసే నా తెలంగాణాలోన అనే నానుడి నుండి పల్లె పల్లెనా బెల్ట్ షాప్ లు వెలిసే నా తెలంగాణ లోన అనే విధంగా పల్లెలు తయారైనాయి. మద్యం పచ్చని సంసారం లో చిచ్చు పెడుతుంది.మద్యం సీసాలను నేరుగా ఇంటికి వచ్చేలా ప్రతి మనిషిని తాగుబోతుని చేసేలా బెల్ట్ షాపులు గ్రామస్థాయిలోకి తీసుకురావడం విచారకరం. వివరాల్లోకెళ్తే అల్లాదుర్గం మండలంలోని ఈ గ్రామంలో చూసిన బెల్టు షాపులు లేని ఊరు లేదని గడి పెద్దాపూర్, చిల్వర్, చేవెళ్ల, ముప్పారం, బహిరన్ దిబ్బ, ముస్లాపూర్, ఐబి చౌరస్త తో పాటు అల్లాదుర్గం ఏ గల్లిలో చూసిన బెల్టు షాపులే దర్శనమిస్తాయి.

అల్లాదుర్గం, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):
కూల్ డ్రింక్ షాపులు, కిరాణా షాపులు, చిల్లర కిరణ దుకాణాలు, ఎక్కడ చూసినా మద్యం అమ్మకాలే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి మద్యం సేవించడంతో కుటుంబాలు వీధి పాలు అవుతున్నాయి. అనుమతి పొందిన వైన్ షాప్ ద్వారా వందల సంఖ్యలులో మద్యం బాటిళ్ల బెల్టు షాపులకు తరలిపోతున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో బెల్ట్ షాపుల నిర్వాహనకు ప్రోత్సాహం ఉందని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో, తండాల్లో కొనసాగుతూ ప్రజలు మద్యం మత్తులో చిత్తవుతున్న.. నిరోధించవలసిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదివరకు గుడుంబా నిర్మూలనకు కృషి చేసిన ప్రభుత్వం గుడుంబా మానేసిన వారికి స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే పల్లె ప్రజల్ని మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజల్ని మత్తుల్లో ముంచేత్తుతున్నాయి. కానీ ఆబ్కారి శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని విమర్శలున్నాయి. మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో వైన్ షాప్ నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఒక్క వైన్ షాప్ పరిధిలో 30, 40 బెల్ట్ షాపులు అనుబంధంగా పనిచేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్ట్ షాపులు ఏర్పాటు చేయిస్తూ వైన్ షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపులకు ఎమ్మార్పీకి అదనంగా సరఫరా చేయడంతో గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వాహకులు 20, 30 రూపాయలు అదనంగా అమ్ముతూ మందుబాబుల జేబులు కొల్లగొడుతున్నారు. బెల్ట్ షాపుల్లో సిట్టింగులు ఏర్పాటుచేసిన పట్టించుకునే నాథుడు లేదు. అనేకమంది కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లో లోపల మద్యం వ్యాపారం చేస్తున్నారు.

### పచ్చని సంసారాల్లో చిచ్చు

మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతుంది. ఊరు రా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతుంది. నిబంధన ప్రకారం బెల్ట్ షాపులు నిర్వహించరాదు కానీ ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కానీ కింది స్థాయి సిబ్బంది నెల నెల మామూలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మద్యం మత్తులో ఇండ్ల మధ్యలో గొడవలు పడుతూ పలు గ్రామాల నానా రభస చేస్తున్నారని, మద్యం మత్తులో ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. అడ్డు అదుపు లేకుండా గ్రామాల్లో జరుగుతున్న బెల్ట్ షాపుల ద్వారా జరుగుతున్న మద్యం అమ్మకాలను ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థాయిలో బెల్ట్ షాపులు నిర్మూలించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అన్నా అంటే నేనున్నానంటూ..

**ఒగ్గు సాయి కిరణ్ ఆపన్న హస్తం**

**మీలో ఒకటిడినంటూ అందరినీ ఆదుకుంటూ..**

**అడిగిన వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి**

**గ్రామంలోని వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ**

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

అందోలు, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):
ఆపదలో ఉన్నవారు తమ పరిస్థితి ఇది అంటూ తనను ఆశ్రయించిన వారికి ఒగ్గు సాయి కిరణ్ ఆపన్న హస్తం అంద జేస్తున్నాడు. అన్నా.! అంటే



నేనున్నానంటూ అండగా నిలుస్తున్నాడు. సమస్య ఏదైనా పరిష్కార సారధిగా మారుతున్నాడు.
అందోలు మండలం నేరడి గుంట గ్రామానికి చెందిన ఒగ్గు సాయికిరణ్ గ్రామస్తులకు ఆశా కిరణంగా మారాడు. వారికి ఏ సమస్య ఉన్నా గ్రామస్తులు సాయికిరణ్ కు చేరవేస్తున్నారు. ఇటీవల సాయికిరణ్ ఆధ్వర్యంలో గ్రామంలో హెల్త్ క్యాంప్ జరిగింది. ఆ సందర్భంగా గ్రామంలోని ఇద్దరు ఫిజికల్లీ చాలెంజ్డ్ వ్యక్తులు నగేష్, నర్సింలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను సాయికిరణ్ కు వివరించి ట్రై సైకిల్ ఇప్పించాలని కోరగా త్వరలో వారికి ట్రై సైకిళ్ల అందజేస్తానని సాయికిరణ్ మాట ఇచ్చాడు. ఇచ్చిన మాట ప్రకారం 15 రోజుల్లోనే తన వాగ్దానం నెరవేర్చాడు. రూ.60 వేల విలువచేసే రెండు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్లు నగేష్, నర్సింలు లకు



బుధవారం రాత్రి అందజేశారు. ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల అందుకున్న నగేష్, నర్సింలు ఇరువురు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తాము ఇంటి నుండి ఎక్కడికైనా వెళ్లాలంటే సాధ్యపడని తమ పరిస్థితి గురించి బాధపడే వాళ్ళమని, తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి సాయికిరణ్ కు చెప్పగానే బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లను మాకు అందజేసినందుకు జీవితాంతం రుణపడి ఉంటాం అంటూ భావోద్వేగానికి లోనయ్యారు.
సమస్య ఏదైనా పరిష్కార దిశగా కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ఒగ్గు సాయి కిరణ్ ప్రజల వద్ద నుండి తన దృష్టికి వచ్చిన సమస్యలు సమాజ సేవే పరమావధిగా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ సారథిగా ముందుకు వెళుతున్నాడు.
ఎన్నో ఏండ్లుగా నేరడిగుంట గూడెం గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో సమీప పట్టణానికి ఉన్నత చదువులకై వెళ్లే విద్యార్థులు పడుతున్న అవస్థలను యువకులు సాయికిరణ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి నారాయణఖేడ్ డిపో మేనేజర్ తో మాట్లాడి నేరడి గుంట, మక్త గూడెం గ్రామాల మీదుగా బస్సు నడిపే విధంగా ఒప్పించి విద్యార్థుల మనసులు గెలుచుకున్నాడు. ఇటీవల బతుకమ్మ పండుగ సందర్భంగా గూడెం గ్రామంలో బతుకమ్మల చెరువు వద్దకు రోడ్డు సరిగా లేక పండుగ సంబరాలు సజావుగా సాగవని గ్రామస్తులు మొరపెట్టుకుంటే



సమస్య పరిష్కారానికి త్వరితగతిన మట్టి రోడ్డు వేయించారు. గ్రామంలో ఓ చిన్నారి ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటే మదినాగూడ లోని మహిళల మరియు చిన్నపిల్లల 'పరమిత ఆసుపత్రి'లో న్యూరో చికిత్స కు సహాయం అందించాడు. ఇలా సమస్య ఏదైనా నేనున్నానంటూ సాయికిరణ్ ఆపన్న హస్తం అందజేస్తున్నాడు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య ఉన్నా మీ కుటుంబంలో సభ్యుడిగా భావించి తనను సంప్రదించాలని మంచి చేసేందుకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని అన్నారు. ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యత పరిమాణాలు పాటించాలి

**డిఆర్డిఓ జయదేవ్ ఆర్య**

నంగునూర్ అక్టోబర్23 ప్రజా జ్యోతి
కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఆర్డిఓ జయదేవ్ ఆర్య అన్నారు గురువారం మండల కేంద్రమైన నంగునూరులోని ఐకెపి కార్యాలయంలో మార్కెటింగ్ కమిటీ మెంబర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అయన మాట్లాడారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



మౌలిక సదుపాయాలు నీడా, కరెంటు, నీటి వసతి, లైటింగ్, ఏర్పాటు చేయాలని అన్నారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లుకు ఏ రోజుకు ఆ రోజు రవాణా చేయాలని సూచించారు. రైతులు ధాన్యం దళారులకు విక్రయించకుండా అవగాహన కల్పించి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించేటట్లు చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూ,,లు బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూ,,లు రూపాయలు మద్దతు ధర కల్పిస్తుందన్నారు. దొడ్డ రకంధాన్యానికి ఆకుపచ్చ సుతిలి తో సన్న రకం ధాన్యానికి ఎర్ర సుతిలి తో కుట్లు వేయాలని కమిటీ మెంబర్లకు సూచించారు. లారీ మిల్లులో దిగుమతి అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ఈరోజు ఆరోజు పూర్తి చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ సీసీలు లింగం శ్రీనివాస్ ప్రేమలత మల్లేశం సేనాపతి కమిటీ మెంబర్లు విఓఏ లు పాల్గొన్నారు.

## నూతన పద్మశాలి కమిటీని సన్మానించనున్న రామకోటి రామరాజు

రాయపోల్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడ్డ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని పద్మశాలి సంఘం సభ్యులను శుక్రవారం పుట్టపర్తి సత్యసాయి మందిరంలో ఉదయం ఘన సన్మానం ఉంటుందని సంస్థ, వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృషి పట్టుదలతో సాధించనిది ఏదీ లేదని నిరూపించి అఖండ విజయం సాధించారని వారికి సత్కరించడం మన భాధ్యత అన్నారు.



# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం: వన్ టౌన్ ఎస్ఐ జమీరుద్దీన్

సిద్దిపేట , అక్టోబర్ 23,(ప్రజాజ్యోతి):
ద్యార్థి దశలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యం అని, ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నియమాలను తప్పకుండా పాటించాలని సిద్దిపేట వన్ టౌన్ ఎస్ఐ జమీరుద్దీన్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గురుకృప జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మహిళల



భద్రత, సైబర్ నేరాలు మరియు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు.సమాజంలో మహిళల రక్షణకు ప్రభుత్వం తీసుకొచ్చిన పోక్సో, యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాలు, షీటీమ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు ఎక్కడైనా వేధింపులకు గురైనప్పుడు డయల్ 100 లేదా సిద్దిపేట షీటీమ్ నంబర్ 8712667434కు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.
సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఏఎస్ఐ ఓదేలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

– బీసీ ఐక్యవేదిక తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీల హక్కు అయినా రిజర్వేషన్ల సాధన పై చేస్తున్న ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో ఆపలేరని ఎంతటి వరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉంటామని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజ్ భవన్ ముట్టడికి వెళ్తున్న బీసీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.అక్రమ అరెస్టులపై బేరి రామచంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చట్టం చేస్తే గవర్నర్ రాష్ట్రపతికి పంపకుండా అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వాలు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. రాజ్ భవన్ ముట్టడికి వెళ్తున్న బీసీ నాయకులను కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం అడ్డుకునే కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ సాధించేవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఎవరైనా అడ్డుపడాలని చూస్తే బీసీల ఓట్లతో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. బీసీల రిజర్వేషన్లపై ప్రధాని మోదీ స్పందించాలని,తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ చట్టం అమలయ్యేలా చూడాలన్నారు. అనంతరం బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు పై రాజభవన్ ముట్టడినీ పోలీసులు అడ్డుకొనీ చందానగర్ పోలీస్ స్టేషన్ కు అక్రమంగా తరలించిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్,సిపిఎం పార్టీ శేరిలింగంపల్లి సభ్యులు కొంగరి కృష్ణ ముదిరాజ్ అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.

## బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

– మహిళల భద్రత కు అండగా షీ టీమ్ – పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు






**పరిగి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రత కోసమే షీ టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. గురువారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధి మిట్టకోడూరు గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుద్ధదేవ్, ఉపాధ్యాయులతో పాటు షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## వెజిటేబుల్ మార్కెట్ అభివృద్దే లక్ష్యం

– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్‌లో నూతనంగా చేపడుతున్న పునర్నిర్మాణం పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీతో కలిసి పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుందరీ కరణతో మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చితిద్దుతామని వారు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన అత్యవసర పనులను గుర్తించి పనులు చేపడుతున్నట్లు అన్నారు. మార్కెట్ అభివృద్ధితో పాటు చిరు వ్యాపారులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, కే రాంచందర్, విష్ణువర్ధన్ రెడ్డి,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా,రషీద్,అజీమ్, అస్లాం, శ్రీనివాస్, శంకర్, ఆంజనేయులు, అజామ్, సాయి, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మియాపూర్ పోలీసులచే విద్యుత్ వైర్ దొంగతనం నేరస్థుల అరెస్టు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** మియాపూర్ పోలీస్ స్టేషన్






సిబ్బంది తీవ్రంగా కృషి చేసి నిర్మాణంలో ఉన్న భవనాల నుండి విద్యుత్ వైర్లను దొంగిలించిన నేరస్థులను పట్టుకు న్నారు. అరెస్టు చేయబడిన నిందితుల




**వివరాలు..1:** కంచర్ల దిలీప్ కుమార్, వయస్సు 35 సంవత్సరాలు, ఓక్లహోమా: క్యాబ్ డ్రైవర్, సూరారామ్ నివాసి, జీడిమెట్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ. 2: నిషాల్ కారెల్కర్, వయస్సు 28 సంవత్సరాలు, ఓక్లహోమా: క్యాబ్ డ్రైవర్, ఓక్లహోమా: ప్రేమ్‌నగర్ నివాసి, హఫీజ్‌పేట, మియాపూర్, రంగారెడ్డి, తెలంగాణ. 18.10.2025న ఒక పిటిషనర్ నుండి ఫిర్యాదు అందింది, అతను మియాపూర్‌లోని నాగార్జున ఎన్‌క్లేవ్‌లో ఒక భవనాన్ని నిర్మిస్తున్నానని, అక్కడ గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు గదులలో విద్యుత్ వైర్ కట్టలను ఉంచాడని పేర్కొన్నాడు. మునుపటి రోజు గదులను తాళం వేసి రోజుల పని పూర్తయిన తర్వాత. తెల్లవారుజామున ఫిర్యాదు దారు యొక్క వాచ్‌మెన్ తెలియని నేరస్థులు గదుల తాళాలను పగలగొట్టి (25) విద్యుత్ వైర్ కట్టలను దొంగిలించారని గమనించాడు.నిందితుడు కంచర్ల దిలీప్ కుమార్ బీహార్ రాష్ట్రానికి చెందినవాడు. అతను ప్రస్తుతం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జీడిమెట్లలోని సూరారంలో నివసిస్తున్నాడు మరియు నిషాల్ కరేల్కర్ మియాపూర్‌లోని హఫీజ్‌పేట్‌లో నివసిస్తున్నాడు. వారిద్దరూ గతంలో మియాపూర్ మరియు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇలాంటి నేరాలకు పాల్పడ్డారు.సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో, నిందితులు దిలీప్ మరియు నిషాల్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు చుట్టుపక్కల నిర్మాణంలో ఉన్న భవనాల నుండి విద్యుత్ వైర్ కట్టలను దొంగిలించడానికి ప్రణాళిక వేశారు.వారి కార్యనిర్వహణ పద్ధతిలో భాగంగా,నిందితులు మోటార్ బైక్ లేదా అద్దెకు తీసుకున్న కారులో వివిధ ప్రాంతాలను వెతుకుతూ, ప్రత్యేకంగా నిర్మాణంలో ఉన్న ప్రదేశాలలో భద్రత లేకుండా కనిపించే వాటి కోసం వెతుకుతారు. తగిన లక్ష్యాన్ని గుర్తించిన తర్వాత, వారు ప్రాంగణంలోకి చొరబడతారు, సాధార ణంగా ఇనుప రాడ్‌తో ఆయుధాలు ధరించి,తాళాలు పగలగొట్టి, తాళం వేసిన గదులు లేదా నిల్వ ప్రాంతాలకు ప్రవేశించడానికి దీనిని ఉపయోగి స్తారు. లోపలికి ప్రవేశించిన తర్వాత,నిందితులు విలువైన విద్యుత్ వైర్ కట్టలను దొంగిలించి, ఆపై మదీనాగూడ,సెక్‌బాద్‌లోని స్క్రాప్ దుకాణాలలో దొంగిలించబడిన ఆస్తిని విక్రయించేవారు, తద్వారా దొంగిలించబడిన వస్తువులను నగదుగా మార్చేవారు. ఈ నిందితులు 2021 సంవత్సరం నుండి ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారని,ఇలాంటి అనేక దొంగతన కేసులలో పాల్గొన్నారని పోలీసు దర్యాప్తులో తేలింది.నిందితులు గతంలో మియాపూర్,గచ్చిబౌలి పరిమితుల్లో (8) నేరాలకు పాల్పడ్డారు,ఇప్పుడు నిందితులు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (3) నేరాలకు పాల్పడ్డారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు:1. మారుతి స్విఫ్ట్ కారు 2.బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్.3. (81) ఫినోలెక్స్ ఎలక్ట్రికల్ వైర్ బండిల్స్ఈ కేసును మియాపూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ సిబ్బంది విజయవంతంగా గుర్తించారు, నిందితులను అరెస్టు చేశారు,రితిరాజ్, ఐపీఎస్, మాదాపూర్ డిసిపి, ఉదయ్ రెడ్డి, మాదాపూర్ జోన్, సైబరాబాద్, మియాపూర్ డివిజన్ ఏసీపి, సి. హెచ్. వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో.మియాపూర్ పోలీస్ సిబ్బంది పి .శివ ప్రసాద్ ఎస్‌హెచ్‌ఓ, జి.రమేష్ నాయుడు డిఐ, బి.నర్సింహ రెడ్డి డి.ఎస్.ఐ, హెచ్‌సిలు. ఎన్. ప్రేమ్ కుమార్, సిహెచ్. యాదయ్య, డి. చంద్ర శేఖర్, పోలీసులు ఏ. సుభాష్ చంద్ర బోస్,ఎన్. పూర్ణ చందర్,ఈ. మల్లికార్జున్ లకు మంచి పని చేసినందుకు తగిన రివార్డులు అందజేయబడతాయి. అదేవిధంగా పోలీసుల సలహా భవనంలోని నిల్వ గదుల వద్ద సీసీటీవీ నిఘా మోషన్ యాక్టివేటెడ్ కెమెరాలు & లైట్లను ఏర్పాటు చేయాలని,భద్రతా సిబ్బందిని నియమించడంతో పాటు తగినంత భద్రతా ఏర్పాట్లు చేయాలని బిల్డర్లకు పోలీసులు సూచించారు.

## గేదె తప్పిపోయిందని చెరువులోకి దిగిన వ్యక్తి గల్లంతు

- ఘటన స్థలాన్ని పరిశీలించిన కరన్ కోట్ ఇన్చార్జి ఎస్ఐ విటల్ రెడ్డి
- గజ ఈతగాళ్లతో గలింపు చర్యలు చేపట్టిన పోలీసులు
- శవాన్ని వెలికి తీసిన గజ ఈతగాళ్లు





**తాండూరు అక్టోబర్ 23 ప్రజాజ్యోతి :** తప్పి పోయిన పాడి గేదెను గుర్తించేందుకోసం వెళ్లిన గుండు మల్లప్ప (35) సంవత్సరాల వ్యక్తి చెరువులో గల్లంతైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. చీకటి పడినా కూడా ఇంటికి చేరుకోకపోవడంతో మృతుడి కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి పరిశీలించిన ఫలితం లేకపోవడంతో స్థానికుల సహాయంతో కుటుంబ సభ్యులు కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న కరన్ కోట్ ఇన్చార్జి ఎస్ఐ విఠల్ రెడ్డి,ఏఎస్ఐ పవన్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం స్థానికుల ద్వారా సమాచారం సేకరించిన పోలీసులు గల్లంతైన వ్యక్తిని గుర్తించేందుకు కోటపల్లి కి చెందిన గజ ఈతగాళ్ళ ను రంగంలోకి దింపినట్లు ఎస్సై చెప్పారు. తప్పిపోయిన వ్యక్తిని గుర్తించడం కోసం గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టిన గజ ఈ త గాళ్ళు శవాన్ని గుర్తించినట్లు పోలీసులు చెప్పారు. చెరువులో గలంతైన వ్యక్తి శవం లభించదవడంతో స్థానికులు కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. మృతుడి భార్య గుండు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్





**సికింద్రాబాద్, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 5వ వార్డు కాకాగూడ కిందిబస్తీ లో అశోక్ ఇంటి పై దీపావళి పండుగ సందర్భంలో బాణాసంచా పడడంతో పెద్ద ప్రమాదం చోటుచేసు కుంది. ఈ ఘటనలో ఇల్లు, ఇంట్లోని సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అదృష్టవశాత్తూ కుటుంబ సభ్యులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. విషయం తెలిసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గురువారం అశోక్ ఇంటికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలగిరి తహసీల్దార్ తో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రభుత్వం తరఫున ప్రత్యేక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తాను వ్యక్తిగతంగా కూడా అశోక్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, మురళీ ముదిరాజ్, విష్ణు తదితరులు ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐక్యరాజ్యసమితి దినోత్సవ అవగాహన కార్యక్రమం

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** కొత్తగూడ సఫారీనగర్‌లో గల న్యూ బ్లూమ్ హైస్కూల్ నందు ఐక్యరాజ్యసమితి అవగాహన దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ (చంచల్ గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్) విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి మానవ హక్కులపై సమిష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాల ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. 1945 అక్టోబరు 24వ తేదీన 51 దేశాలతో ఏర్పాటై ప్రస్తుతం 193 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశా లను ఎన్నిక చేయడంలో ఈ సభకు అధికారము ఉంటుంది.సమితి ఆశయాలకు, లక్ష్యాలకు వ్యతిరేకంగా వ్యవహరించే సభ్యదేశాలను తొలగించే అధికారము కూడా ఈ సభకే ఉంది. అన్ని రంగాలలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొం దించడం దీని కర్తవ్యం.ఈ సభ మూడింట రెండు వంతుల (2/3) మెజారిటీతో నిర్ణయాలు చేస్తుంది. ఐరోపా నుండి ఒకరు ఎన్నిక అవుతుంటారు. తాత్కాలిక సభ్యదేశాలను సాధారణసభ ఎన్నిక చేస్తుంది. ఏ దేశం కూడా వరుసగా రెండు పర్యాయాలు ఎన్నిక కారాదు. దీనికి మాసానికొకమాకు అధ్యక్షుడు మారుతూ ఉంటాడు. భద్రతా మండలి తమ ఆదేశాలను పాటించని రాజ్యాలపై ఆంక్షలు విధిమచడమే కాకుండా సైనిక చర్యలను చేపట్టే అధికారం కూడా కలిగి ఉంటుంది. సంస్థలకు సమితి ఆర్థిక, సామాజిక మండలి సహాయ సహకారాలు అందజేస్తూ ఉంటుంది. ఐక్య రాజ్యసమితిలో 193 సభ్యదేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి, రెండు దేశాలు తాత్కాలికంగా గుర్తించబడ్డాయి. భారతదేశానికి కూడా త్వరలో యుఎస్ భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వ దేశాల సరసన చేరుతుందని ఆశిద్దాం. అప్పుడే మన దేశ ప్రభావం కూడా ప్రపంచ దేశాలపై ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

తాడిపోయిన రామస్వామి




## ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో రవీందర్ యాదవ్ భేటీ

- వచ్చే ఎన్నికల్లో భారాస నుంచి పోటీ చేస్తానని రవీందర్ యాదవ్ వెల్లడి
- వైఎస్ జగన్ మద్దతు కోరిన శేరిలింగంపల్లి యువ నేత
- నేనున్నాను అని భరోసాను ఇచ్చిన వైఎస్ జగన్
- కేసీఆర్, కేటీఆర్ యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్న జగన్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 23( ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నుంచి బీఆర్ఎస్ తరుపున పోటీ చేయబోతున్నట్లుగా వైఎస్ జగన్ కు వెల్లడించారు. తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రవీందర్ యాదవ్ పోటీ చేస్తే తన మద్దతు ఉంటుందని, నేను అండగా ఉంటానని వైఎస్ జగన్ తెలిపారు. ప్రజాక్షేత్రంలో పోరాటం చేయాలని, విజయం తథ్యం అని స్పష్టం చేశారు. ఇటీవల జన్మదినం సందర్భంగా వైఎస్ జగన్ రవీందర్ యాదవ్ కు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ జగన్ కు రవీందర్ యాదవ్ శ్రీకృష్ణుడి ప్రతిమను అందించారు. తాడేపల్లిలోని ఆయన నివాసంలో కలిసి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శేరిలింగంపల్లిలో పోటీ చేయాలని రవీందర్ యాదవ్ కు ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారు. నేను ఉన్నాను అనే భరోసాను వైఎస్ జగన్ ఇచ్చారు. శేరిలింగంపల్లిలోని పరిస్థితులను ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వైఎస్ జగన్‌కు వివరించారు. కేసీఆర్ ఎలా ఉన్నారని వైఎస్ జగన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో మంచి భవిష్యత్ ఉందని, ప్రజల కోసం పోరాడాలని సూచించారు. ఏ అవసరం ఉన్నా తాను ఉన్నానని వైఎస్ జగన్ రవీందర్ యాదవ్ కు భరోసాను ఇచ్చారు. వైఎస్ జగన్ ను కలిసి మాట్లాడటంపై రవీందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. దమ్మున్న లీడర్ కు ప్రజలు ఎప్పుడూ అండగా ఉంటారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భారాస, ఆంధ్రాలో వైసీపీ అధికారంలోకి రాబోతున్నాయన్నారు. కేసీఆర్, వైఎస్ జగన్ ను ఆపడం ఎవరి తరం కాదని రవీందర్ యాదవ్ అన్నారు.

## శంషాబాద్‌లో దారుణం

– మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం
– వరుసకు అన్నే బాలికపై అఘాయిత్యం
– ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
– పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు – పరారీలో నిందితుడు నవీన్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఓ మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ గ్రామానికి చెందిన నవీన్ 18వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పిల్లోనిగూడ గ్రామానికి వచ్చాడు. అయితే నవీన్ కు వరుసకు చెల్లెలు అయిన 14 ఏళ్ల బాలిక ఇంట్లో ఒంటరిగా ఉంది.తాగడానికి నీళ్లు కావాలని అతడు అడిగి తెప్పించుకున్నాడు. నీళ్ళు తాగిన కొద్దిసేపటి ఇంట్లో ఎవరులేరని తెలుసుకున్న నవీన్ (25) ఇంటి తలుపులకు గడియ వేసిన యువకుడు బాలిక నోరు ముసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం యువకుడు బైకుపై పారిపోతుండగా బాలిక ఇంట్లో నుంచి బయటికి వచ్చి కేకలు వేసింది. స్థానికులు నిందితుడు నవీన్ ను అడ్డుకునే యత్నం చేయగా వారిని తోసేసి అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. అత్యాచారానికి పాల్పడ్డ యువకుడు పరారీలో ఉన్నడని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## గో రక్షకుల మీద అనేక దాడులు జరుగుతున్నా పట్టించు కోరా

– గోరక్షక్ సోను సింగ్‌పై దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూన్నాం
– దాడి చేసిన నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలి
– రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజీగా ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి





**రాజేంద్రనగర్, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** గో రక్షకుల మీద అనేక దాడులు జరుగుతున్న పట్టించుకోకపోవడం దారుణమని, గో రక్షక్ సోను సింగ్‌పై దాడి అమానుషమని బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో గోరక్షకు సోనా సింగ్ పై దాడి ఘటనను ఖండిస్తూ గురువారం హైదరాబాదులోని డిజిపి ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి డిజిపి ఆఫీస్ ముట్టడి కార్యక్రమం తరుణంలో గన్ పార్క్ వద్ద అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోరక్ష కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని చాలా బాధాకరం, మన దేశంలో గోవును పూజిస్తామని గోమాతలను రక్షించుకోవడానికి సనాతన ధర్మాన్ని నమ్ముకున్న లక్షలాది మంది భక్తులు గోరక్షకులు నిరంతరం ప్రయత్నం చేస్తారని అన్నారు. అలాంటి గోరక్షకుల మీద దాడులు జరగడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోవులను తరలించే వారిని కాపాడుతున్నారని, గోరక్షకుల మీద అనేక దాడులు హింసలు జరుగుతున్నాయని ఓల్డ్ సిటీ నుంచి వచ్చిన ఇబ్రహీం అనే వ్యక్తి ప్రశాంతను కాల్చి చంపే ప్రయత్నం చేశారని గోవులం తరలి స్తున్న సమాచారాన్ని ఇస్తాను రమ్మని ఫోన్ చేసి సోను సింగ్ ను పిలిచి సోను సింగ్‌పై కాల్పులు జరిపి పారిపోయిన ఇబ్రహీం అనే వ్యక్తి బహ దూర్ పురకు చెందిన వ్యక్తిగా తెలుస్తుందని, వెంటనే అతన్ని అదుపులోకి తీసుకోవాలని పోలీసులను కోరుతున్నామన్నారు. ఈ విషయంపై ప్రభు త్వం ఎటువైపు ఆలోచిస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పురాతను కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సూక్ష్మ పోషకాలే సంరక్షక ఆహారాలు

– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత
– ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంప్రదాయ పోషకాహార మేళా





**చేవెళ్ల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి) :** సూక్ష్మ పోషకాలే సంరక్షక ఆహారాలు అని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత అన్నారు. గురువారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్రం భౌతిక శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సంప్రదాయ పోషకాహార మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంచనలత పాల్గొని మాట్లాడుతూ... సంప్రదాయ భారతీయ ఆహార పద్ధతులు ఆరోగ్యానికి ఎంతో గాను దోహదపడతాయని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో సైన్స్ సాంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ రకాల సాంప్రదాయ వంటకాలను ప్రదర్శించి వాటి తయారీ విధానం పోషక విలువలు ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. మిల్లెట్లు పప్పులు ఆకుకూరలు ధాన్యాలు వంటి ఆరోగ్యకరమైన పదార్థాలతో తయారుచేసిన వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విద్యార్థులు సృజనాత్మకతను ఆహార ప్రదర్శనలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎన్ విజయలక్ష్మి జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్ తులసి అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,అక్టోబర్ 23,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం 38వ వార్డులో 30 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు,37 వ వార్డులో 10 లక్షలతో డ్రైన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.38వ



వార్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డిఈ ఆనంద్,ఏఈ అనిల్, టీపీఎస్ శ్రీకర్,మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, సంధ్య కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ నాయకులు నకుమల్ల లక్ష్మి నారాయణ, పోతునుక మహేష్ మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:

మల్లాపూర్ మండలకేంద్రానికి చెందిన జ్యోతి రిపోర్టర్ మోర సతీష్ వాళ్ల బావ బళ్ళు మల్లేశం ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



చైర్మన్ పుష్పాలత– నర్సయ్య, డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, సిరిపురం రవీందర్, మాట్ల సోమయ్య, బోదాస్ నరసయ్య, బండారి రమేష్, నవతె పుండరీకం, ఉప్పులూటి సురేష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎ ఎం సి చైర్మెన్

తంగళ్ళపల్లి అక్టోబర్ 23:(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుపుల స్వరూప తిరుపతి రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని ,రైతులు



పండించిన ప్రతి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, ఎ ఎం సి డైరెక్టర్ పొన్నాల పరుశురాం, ఎ పి ఎం రజిత, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి ,ఎగుర్ల ప్రశాంత్,రాపెల్లి ఆనందం,మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్

ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు

సెలవులో వెల్లిన కలెక్టర్ ఎం హరిత

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ –23 (ప్రజా జ్యోతి )

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీర్ పూర్ నీ పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేస్తా

- 1 కోటి రూపాయల నిధులు మంజూరుకు తన వంతుగా కృషి చేస్తా
- దేవాలయాల్లో రాజకీయాలకు స్థానం లేదు
- సామాజిక సేవా కార్యక్రమాల తోనే ప్రజల్లో గుర్తింపు
- సేవ చేయాలని లక్ష్యం తోనే రాజకీయాల్లోకి వచ్చాను
- జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

బీర్ పూర్, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి)

బీర్ పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి హాజరై ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అంతకుముందు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ...

సామాజిక సేవా తోనే రాజకీయాల్లోకి రావడం జరిగింది...

అనునిత్యం ప్రజల్లో ఉండి బీర్ పూర్ మండలం అభివృద్ధికి కృషి చేస్తా. దేవస్థానాల్లో రాజకీయాలకు స్థానం లేదు. రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉన్న నిత్యం సేవ చేస్తా..



మన హిందూ మతాన్ని ప్రేమిస్తూ అన్ని మతాలను గౌరవించి అన్నదమ్ముల వలె కలిసి ఉండాలి..

మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం కాపాడే బాధ్యత అందరిపైనా ఉంది. కుల మత రాజకీయాల విషయంలో ప్రజలు ఆలోచన చేయాలి.

బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం అభివృద్ధికి గతంలో నిధులు మంజూరు చేయటం జరిగింది మరింత అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తా... భక్తులు దాతల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి ట్రస్ట్ సభ్యులు కృషి చేయాలని కోరారు..

బీర్ పూర్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తా అని, టూరిజం శాఖ మంత్రి తో మాట్లాడి 1 కోటి నిధులు మంజూరుకు కృషి చేస్తానని, పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

తన వంతుగా ఆలయ అభివృద్ధి కి 1 లక్ష విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ఈవో. శ్రీనివాస్, ఆలయ నూతన



ట్రస్టు సభ్యులు చిర్నేని శ్రీనివాస్, యశోద రమేష్, గుమ్మడి రమేష్, పూదూరి గంగమని, చల్లా లక్ష్మణ్, దేవనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్తన్న, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ,చెన్న గంగాధర్, సామ్రాట్, భీమనాతి లవన్, అల్లెపు సురేందర్, మండల నాయకులు ,తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభ కరపత్ర ఆవిష్కరణ

ముస్తాబాద్ :అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన నాలుగో మహాసభ కరపత్ర ఆవిష్కరణ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 29 30 తేదీన నాలుగవ సిఐటియు మహాసభ ఘనవిజయం చేయాలని ముస్తాబాద్ గ్రామంలో గురువారం రోజున కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అమాలి కార్మికులు భవనిర్మాణ కార్మికులు వివిధ రంగాలలో పనిచేసే కార్మిక సోదరులు సోదరీమణులకు సిఐటియు మూడు సంవత్సరాలకు ఒకసారి జరిపే ఈ మహాసభను కార్మికులకు కర్షకులకు శ్రమజీవులకు అండగా ఉంటూ. వారి కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి వేతనాలు పెరిగేందుకు. గ్రామపంచాయతీ కార్మికులు ఆశ వర్కర్లు. అంగన్వాడీ టీచర్లు.ఆయాలు వివిధ రంగాలలో పనిచేసే కార్మికులందరికీ అండగా ఉండేదే సిఐటియు సిఐటియు ఈ నాలుగో మహాసభను ఘనవిజయం చేయాలని. ఇందులో భాగంగా జిల్లా నాయకులు ఎగమాటి ఎల్లారెడ్డి. భవన అధ్యక్షులు. యాదగిరి.రమేష్. నరేష్.సునుగురు దేవయ్య. మహిపాల్.ఎడ్ల రమేష్.సురేష్. పోశయ్య.



నిర్మాణరంగం జిల్లా అధ్యక్షుడు గిస బిక్షపతి రంజాని రాజయ్య అమాలి కార్మికుల సత్తయ్య.దేవయ్య. కార్మిక సోదరులంతా ఇక్కడ కరపత్ర ఆవిష్కరణ చేశారు

# ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

చొప్పదండి, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):

చొప్పదండి పట్టణ నాలుగు కూడళ్ల సుందరీకరణ, మున్సిపల్ పార్కు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే



మేడిపల్లి సత్యం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భుంరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,నాయకులు వొల్లల కృషహరి ,మునిగల చందు,మునిగాల సుధాకర్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, తొడేటి డేవిడ్, మావురపు రాములు, కట్టెకోల లక్ష్మణ్, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత, కళ్లెం రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ పెరుమాండ్ల రవీందర్,ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మారం శ్రీనివాస్, గడమళ్ళ గంగారం, కుకట్ల రాజేష్, కొత్తూరు అజయ్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, కొట్టె చంద్రయ్య, కొలపురి శ్రీకాంత్, నల్లాల అఖిల్ బోడిగే తిరుపతి, నూనె శేఖర్, బుస భీమయ్య, సోమిడి శ్రీనివాస్, ఆకుల సురేష్, దొంతి శ్రీధర్ రావు, పాలూరి ప్రసాద్, కల్లెపెల్లి అజయ్, తొడేటి విద్యాసాగర్, అజయ్, నాగరాజు, ఎండి రజాక్, ఎండి జహంగీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కారు అలసత్వం మరోసారి రైతుల పాలిట శాపంగా మారింది

- ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మళ్లీ నష్టాలు
- ధాన్యం కొనుగోలుపై కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ప్రణాళిక లోపం
- కొనుగోలు కేంద్రాలు అలాట్ చేసి కొనుగోలు చేపట్టి మద్దతు ధర ఇవ్వాలి
- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ సర్కారు అలసత్వం మరోసారి రైతుల పాలిట శాపంగా మారిందని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మళ్లీ నష్టాల మూటే మిగలనుందని, వానకాలం కోతలు ఇప్పటికే మొదలైనా సర్కారు ఇంకా కొనుగోలు కేంద్రాలనే ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతల్లో అయోమయం నెలకొన్నదని అన్నారు. ఈ నెల ఒకటి నుంచే కేంద్రాలను ప్రారంభిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని దుయ్య బట్టారు.చొప్పదండి నియోజకవర్గం లో అత్యధిక ప్రాంతాల్లో నేటికీ



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనేలేదని, కొన్నిచోట్ల ఆర్భాటంగా రిబ్బన్ కట్‌చేసినా కొనుగోళ్లు మాత్రం చేపట్టడంలేదని అన్నారు.దీంతో పలుచోట్ల కేంద్రాల వద్ద రైతులు 20 రోజులుగా పడిగాపులు పడుతున్నారని,ఇంత జరుగుతున్నా ఆయా కేంద్రాలకు మిల్లులు అలాట్‌మెంట్ చేయడంలో అధికార యంత్రాగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.ఈ సమస్యపై జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు కనీసం సమీక్షలు చేసిన పాపాన పోలేదని, మరోవైపు వర్షాలొస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్న తరుణంలో అన్నదాతల్లో ఆందోళన నెలకొన్నదని, నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే దుస్థితి ఏర్పడిందని అన్నారు.బోనస్‌కు ఎగనామం పెట్టేందుకే కొనుగోలు కేంద్రాల ప్రారంభ విషయంలో కాంగ్రెస్ సర్కారు అలసత్వం చూపుతున్నదని ఆరోపించారు.ధాన్యం కొనుగోలుపై కాంగ్రెస్ ప్రభుత్వం,అడుగడుగునా ప్రణాళిక లోపం స్పష్టంగా కనపడుతున్నదని అన్నారు.

కొనుగోలు కేంద్రాలు త్వరగా ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 23( ప్రజాజ్యోతి)

డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు, పిల్లలు దివ్యాంగులు & వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఇందులో భాగంగా మహిళలకు, కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే రంగోలీ పోటీలు నిర్వహించారు. కరీంనగర్ క్లబ్ వద్ద రోడ్డుపై ఏర్పాటుచేసిన ఈ రంగోలీ పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో జిల్లాలో రంగోలి, వాల్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.

మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 27 మంది



మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సబిత, నర్సింగరాణి, సుగుణ, శ్రీలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, ఎన్ ఎం బి ఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, మర్రి రాజేందర్ పాల్గొన్నారు.

# చాతల శివ ఆధ్వర్యంలో సినీ హీరో రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఒక అభిమాని ఉంటే చాలని, రెబల్ స్టార్ కృష్ణరాజు వారసుడిగా సినిమా



ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ప్రభాస్ ఇప్పుడు కోట్లాది ఫ్యాన్స్ సంపాదించుకున్నారన్నారు. అలాగే ఫ్యాన్స్ అందరు గర్వపడేలా సినిమాలు చేస్తూ తండ్రికి తగ్గ తనయుడని నిరూపించుకొని తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నాడన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో సినిమాలు తీయాలని,వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూసాల రాకేష్, నిట్టూరి నిఖిల్, ఎలిగేడు ప్రశాంత్, జానీ, వేణు, సందీప్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

# ఆర్థిక ఇబ్బందులతో,యువకుడి మృతి.

సుల్తానాబాద్, అక్టోబర్23(ప్రజా జ్యోతి):

కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, క్రెడిట్ కార్డు పై తీసుకున్న అప్పులు చెల్లించలేక, చిట్టి డబ్బులు చెల్లించలేక,ఏమి దిక్కుతోచని స్థితిలో చివరికి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సుల్తానాబాద్ లో చోటుచేసుకుంది. సుల్తానాబాద్ మున్సిపల్ సుభాష్ నగర్ కు చెందిన న్యాతరి రాజు(37) వృత్తి రీత్యా ప్రైవేట్ జాబు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. చాలీ చాలని జీతంతో కుటుంబం గడవకపోవడంతో ఇద్దరు పిల్లల




చదువులకు కుటుంబ పోషణ నిమిత్తం క్రెడిట్ కార్డుల పై తీసుకున్న అప్పులు దాదాపు 8 లక్షల కావడంతో, చిన్న జీతంతో ఎలా చెల్లించాలి అంటూ కుటుంబ సభ్యులతో భార్యతో నిత్యం బాధపడుతూ ఉండేవాడు. క్రెడిట్ కార్డు సమయం దగ్గర పడటంతో, ఎ లా కట్టాలో తెలియక సతమతమవుతూ ఇంట్లో భార్యకు గాని తల్లికి గాని చెప్పకుండా ఇంట్లోనే సెల్ఫోన్ వదిలివేసి మంగళవారం 12:30 గంటల సమయంలో శాస్త్రి నగర్ నుండి రైస్ మిల్లుల వైపు వెళ్లి అక్కడ ఉన్నటువంటి పెద్ద వ్యవసాయ బావి వద్ద తన యొక్క ద్విచక్ర వాహనాన్ని చెప్పులను విడిచి రాజు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఎంత వెతికిన దొరకకపోవడంతో, సి సి పు టేజీ ఆధారంగా అటువైపు వెళ్లి చూడగా బావి వద్ద రాజు కు సంబంధించిన బైక్ కనబడింది. దీంతో కుటుంబ సభ్యులకు అనుమానం రావడం, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేస్ నమోదు చేశారు. ఇంతలోనే రాజు రెండు రోజులకు వ్యవసాయ బావిలో తేలాడు. భార్య రమ్య ఫిర్యాదు మేరకు విచారణ చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. కాగా భార్య రమ క్రెడిట్ కార్డుల డబ్బులు చెల్లించకపోవడంతోనే రాజుకు ఫోన్లు రావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపింది. నిరుపేద కుటుంబానికి చెందిన రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 23( ప్రజాజ్యోతి)

కొత్తపల్లి హవేలీ లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.కొత్తపల్లిలో మొత్తం 181 ఇళ్లు మంజూరు కాగా15 ఇళ్లకు నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా మిగిలిపోయిన అర్హులకు కూడా మంజూరు చేస్తామని స్థానిక నాయకులు వెంటనే మిగిలిపోయిన లబ్ధిదారుల జాబితా తయారు చేసి సంభందిత పత్రాలు ఇవ్వాలని సూచించారు.అర్హులైన చివరి లబ్ధిదారుని వరకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు,అబ్దుల్ అలీ, నర్సయ్య,గడ్డం శ్రీనివాస్,దుబ్బసి కుమార్,చిల్క హనుమత్ రెడ్డి,ఎర్రం కనకరెడ్డి,యస్వడా రాజు,జేరిపోతుల వాసు, కుతటి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి, బూసా వీరు, గున్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్రవాహనదారునికి ప్రమాదం

అధిక లగేజీయే కారణం

చౌడవరం గ్రామ వాసి



వేంసూరు :అక్టోబర్ 23(ప్రజాజ్యోతి )
అర్ధరాత్రి దాటిన తర్వాత ఈరోజు రేజర్ల గ్రామానికి సత్తుపల్లి పట్టణానికి మధ్యలో సింగరేణి ఓపెన్ కాస్ట్ సమీపంలో ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ అయింది తనంతటకు తాను పడిపోయాడు. సామర్థ్యానికి మించిన లగేజ్ వాహనం మీద ఉండటం వల్ల యాక్సిడెంట్ అయింది. వేంసూరు మండలం చౌడవరం గ్రామానికి చెందిన బాడిశ.రామారావు 40 సంవత్సరాలు, తండ్రి పేరు సత్యం. సత్తుపల్లి నుండి చౌడవరం తిరుగు ప్రయాణంలో బండికి తలగించిన లగేజ్ చక్రంలో ఇరుక్కుపోయి ఆక్సిడెంట్ అయింది. రెండు కాళ్లకు, ముఖానికి బలమైన గాయాలు అయ్యాయి. అర్ధరాత్రి సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలెట్ రాధాకృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయాలతో బాధపడుతున్న క్షతగాత్రుడికి కట్లు కట్టి ఆధునిక వైద్య విధానంలో పెట్టి108 అంబులెన్స్ లోనే చికిత్స అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి108లో తరలించారు. యాక్సిడెంట్ ఏ సమయంలో అయినా 24 గంటలు జిల్లా లో 108ను అందుబాటులో ఉంచుతున్న జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, ను నిరంతర పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ పాటి. శివ కుమార్ స్వామిని పలువురు అభినందించారు.

## ప్రజా భవన్ లో ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

- గ్రామాల అభివృద్ధి మరియు రాజకీయ పరిణామాల మీద చర్చ
- దూప దీప నైవేద్యం పథకం అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

ముదిగొండ అక్టోబర్ 23( గజ జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ ఆధ్వర్యంలో వనం వారి కృష్ణాపురం,ముత్తారం గ్రామాల అభివృద్ధి మీద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు దేవాలయ కమిటీ



సభ్యులు చెన్ను అమ్మయ్య, కాకి వీరభద్రం లు మాట్లాడి పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు కొరకు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల పై అడిగి తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న మీకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు,దూప దీప నైవేద్యం పథకం, గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నందుకు భట్టి విక్రమార్క కి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వేమన శతక పుస్తకాలను ఆవిష్క రించిన డాక్టర్ దయానంద్

సత్తుపల్లి అక్టోబర్23(ప్రజా జ్యోతి)
రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రచురించిన వేమన శతక పుస్తకాలను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేసారు. గురువారం సత్తుపల్లి లో జరిగిన ఈ కార్యక్రమంలో దయానంద్ మాట్లాడుతూ ఆషా సంస్థ



ఆధ్వర్యంలో 2వేల వేమన శతక పుస్తకాలను ప్రచురించినట్లు తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గల అన్ని మండలాలకు ఈ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు వంద పద్యాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మాట్లాడుతూ మాతృభాష అభివృద్ధికి వేమన పద్యాలు ఎంతగానో ఉపాయోగపడతాయని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హిమవర్షిణి కి బీజేపీ నేతలు అభినందన

సత్తుపల్లి అక్టోబర్23(ప్రజా జ్యోతి)

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన గ్రూప్ వన్ ఉద్యోగానికి అర్హత సాధించి డిఎస్పి కొలువు సాధించిన గోలి హిమ వర్షిణి ని సత్తుపల్లి బీజెపి నాయకులు గురువారం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్ వన్ ఉద్యోగ సాధించటం చాలా గొప్ప విషయమని, విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తు నిర్ణయించుకోవాలని, మంచి గోల్ పెట్టుకొని చదువుకుంటే ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు.



ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్, మండలాధ్యక్షులు సాలి శివ,పట్టణ ప్రధాన కార్యదర్శి మందా.శివ, జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రహ్మతుల్లా,నాయకులు చీకటి వసంతరావు , తదితరులు ఉన్నారు .

# దళితులపై వివక్ష ఇంకెన్నాళ్లు...

గౌరవం లేకుండా దహన సంస్కారాలు..

కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ...

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:
78 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో దళితులపై వివక్ష ఇంకెన్నాళ్లు కొనసాగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్ )రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో 600 దళిత కుటుంబాలకు స్మశాన వాటిక లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం రూరల్ తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ...గతంలో దళితులకు ఉన్న స్మశాన వాటిక స్థలంలో నుంచి కోదాడ-కురవి జాతీయ రహదారి వెళ్లడంతో స్మశాన వాటిక మొత్తం రహదారిలోకి వెళ్లిందన్నారు.గ్రామంలోని 396లో 4 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని,దానిలో రెండు ఎకరాలను దళితుల



స్మశాన వాటిక కోసం కేటాయించాలని చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో అవమానంగా చూడబడుతున్న దళితులు,కనీసం చనిపోయిన తర్వాతనైనా ఆత్మగౌరవంతో దహన సంస్కారాలు గౌరవంగా నిర్ణయించాలనుకుంటే స్థలం లేక చావులో కూడా వివక్ష ఎదురవుతుందని గద్గద స్వరంతో తెలిపారు.జీవించి ఉన్నప్పుడు వివక్షను ఎదుర్కొని,మరణించిన తర్వాత కూడా అంత్యక్రియలు నిర్వహించేందుకు స్థలం లేకపోవడంతో వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.రెవెన్యూ,జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దళితులకు స్మశాన వాటిక కేటాయించకపోతే తహశీల్దార్,ఆర్డీవో,కలెక్టర్ కార్యాలయాలను,మంత్రుల ఇళ్లను కేవీపీఎస్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన ఖమ్మం రూరల్ తహశీల్దార్ రాం ప్రసాద్ సానుకూలంగా స్పందిస్తూ సున్నితమైన అంశాన్ని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు.విషయాన్ని వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు,సంఘం నాయకులు ఏపూరి వరకుమార్,వడ్లమూడి పవన్,గుర్రం మాధవరావు,అయిలపోగు రామనాథం,పంగా వెంకటేశ్వర్లు,వడ్లమూడి మల్లయ్య,పాపిట్ల సుధాకర్,బొబ్బిళ్ళ చందర్ రావు,వడ్లమూడి ముత్తయ్య,గుర్రం యుగేందర్ తదితరులు పాల్గొన్నారు...

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

రైతులకు పలు సూచనలు తెలిపిన శాస్త్రవేత్తల బృందం

టేకులపల్లి,అక్టోబర్23,ప్రజాజ్యోతి:
టేకులపల్లి మండలంలోని వెంకట్యా తండా గ్రామంలో వ్యవసాయం క్షేత్రాన్ని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం గురువారం సందర్శించారు.డాక్టర్ టి. భరత్ సేద్య విభాగం శాస్త్రవేత్త అవగాహన కల్పిస్తూ రైతులకు ప్రస్తుతం పంటల్లో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం మార్గాల గురించి వివరిస్తూ పత్తిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో పత్తిలో గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఉంది.దీని నివారణ కు1మిలీ. ప్రోఫినోపాస్ లేదా 1.5 గ్రాముల దియోడికార్బ్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే,ఎకరానికి 5-6 లింగాకర్షణ బుట్టలు అమరిస్తే పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.అలాగే పత్తిలో కాయకుళ్లు లక్షణాలు గమనిస్తే వర్షాలు తగ్గాక 0.2 గ్రాముల ప్లాంటమైసిన్ +8 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.కందిలో చివర్లు త్రుంచుకోవటం చేసుకుంటే కనుక మొక్క క్రింది నుంచి ఎక్కువ సంఖ్యలో కొమ్మలు రావటం దీని ద్వారా ఎక్కువ కాత పూత వచ్చి అధిక దిగుబడి పెరగటానికి ఆస్కారం ఉంటుంది అని వారు తెలిపారు.బి. శివ ఉద్యాన శాస్త్రవేత్త మాట్లాడుతూ కాకరలో పండు ఈగ నివారణకు పరిష్కారం మార్గాల గురించి వివరిస్తూ పండు ఈగ పూత దశలో గుడ్డు పెడుతుంది. ఇది పూత, పిందెలోకి చేరి కాయలు తిని నష్ట పరుస్తుంది.కాయలు వంకర తిరిగి చిన్నవిగా అవుతాయి.పూత, పిందె దశలో మలాథియాన్ 600 మి.లీ ఎకరాకు పిచికారి చేసుకోవాలి.10 మిలీ మలాథియాన్ + 100 గ్రా చక్కెర లీటరు నీటికి కలిపిన (ద్రావణాన్ని ప్లాస్టిక్ పళ్ళాలలోపోసి పొలంలో అక్కడక్కడా పెట్టాలి. ఇది విషపు ఎరగా పనిచేసి పురుగులు ఆకర్షించబడి చనిపోతాయి. మిరపలో వేరుకుళ్లు నివారణకు ఈ తెగుళ్ళు ఆశించినపుడు మొక్కలు ఎండిపోయి,పూత, పిందె, ఆకులు రాలిపోతాయి. నివారణ 3 లీటరు నీటికి గ్రా కాపర్ అక్సిక్లోరైడ్ కలిపిన ద్రావణాన్ని మొళకృల మొదళ్ళ దగ్గరపోయాలి. నివారణకు ఎసిపేట్ 300 గా.లేదా ఇమిడా క్లోప్రిడ్ 0.25 మీ.లి.లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. తెల్లదోమ నివారణకు ఎకరానికి 500 మీ.లి చేపనూనె ట్రైజోపాస్ 250 మీ.లీ లేదా ఆస్టమిప్రిడ్ లేదా థయోమిథాక్సం మందులను మార్చి,మార్చి7-



10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి. తామర పురుగుల నివారణకు ఎకరానికి ఫిప్రోనిల్ 400 మీ.లీ లేదా స్పెనోసాడ్ 50 మి.లీ. లేదా డైఫెన్త్యురాన్ 300 గా లేదా క్లోరోఫిన్‌పైర్ 400 మీ.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.భరత్ సేద్య విభాగం శాస్త్రవేత్త, ప్రోగ్రాము కోఆర్డినేటర్, డాక్టర్ ఎం శరత్, విస్తరణ శాస్త్రవేత్త, బి శివ, ఉద్యాన శాస్త్రవేత్త,ఇల్లందు డివిజనల్ ఏడి లాల్ చంద్, టేకులపల్లి ఏవో అన్నపూర్ణ, ఏఈఓ విశాలచౌహన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర నివారణ చర్యలో భాగంగా 90 కిలోల పశువుల ఎరువు,10 కిలోల వేప పిండీ, 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి కలిపి వృద్ధి చేసుకొని మిరప సాళ్ళలో వేసుకోవాలి.వైరస్ తెగుళ్ల నివారణకు గట్ల మీద, తోటలలో కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేసుకోవాలి.వైరస్‌కు మందు లేదు కనుక వాటి వ్యాప్తికి దోహదపడే రసం పీల్చు పురుగులను నిర్మూలించి వైరస్‌ను సమర్థవంతంగా తగ్గించు కోవచ్చు. పోలంలో అక్కడక్కడ అయిల్ లేదా గ్రిజ్ పూసిన పసుపు రంగు అట్టలను ఉంచితే తెల్లదోమ ఉధృతిని తెలుసుకోవడంతో పాటు కొంతవరకు తగ్గించు కోవచ్చు అని వారు తెలిపారు.పేను బంక

## పాల్వంచలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై ఆగ్రహం - పేదల కలలపై రాజకీయ నీడ

- ఎంపికల్లో మాజీ సర్పంచుల ఆధిపత్యం - పారదర్శకతపై ప్రశ్నలు.
- ప్రభావశీలుల జోక్యం - పేదలకు దూరమవుతున్న 'ఇందిరమ్మ' కల.
- ఇళ్ల జాబితాల్లో పాత లబ్ధిదారుల పేర్లు - కొత్త వివాదం.
- నిజమైన పేదలు,వితంతువులు, దివ్యాంగులు పక్కనబెట్టబడ్డారు.
- గ్రామసభలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక - అధికారుల మౌనం ఆశ్చర్యం.

పాల్వంచ(రూరల్),అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం పాల్వంచ మండలంలో వివాదాల తాలూకు వేదికగా మారింది. గ్రామస్థులు, పేద కుటుంబాలు ఈ పథకం పట్ల ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ, ఎంపికల ప్రక్రియలో మాజీ సర్పంచులు, పార్టీ నాయకుల ఆధిపత్యం కారణంగా అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామసభలు నిర్వహించకుండా లబ్ధిదారులను ఎంపిక చేయడం, అధికారుల మౌనం,ప్రభావశీలుల జోక్యం పేదల హక్కులను కోల్పోయే పరిస్థితి సృష్టించాయి.
గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలలో మాజీ సర్పంచులే ప్రధాన స్థానాల్లో ఉండటంతో పథకం పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.గత ఎన్నికల్లో తమకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని విస్మరించి, అనుచరులకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. "గత పాలనలో పంచాయతీల్లో వర్కులు చేపట్టి లాభాలు పొందిన వారు ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల్లో తమ అనుకూలకు మాత్రమే పేరులను చేరుస్తున్నారు.ఎన్నికల నాటిఫికేషన్ దృష్ట్యా నచ్చిన వారికే ఇళ్లు ఇస్తున్నారు"అని కొందరు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.
ఇందిరమ్మ ఇళ్ల ఎంపికల్లో మరో వివాదం గతంలో ఇల్లు పొందిన లబ్ధిదారుల పేర్లు మళ్లీ జాబితాల్లో కనిపించడం.ఇప్పటికే సొంత ఇళ్లు కలిగిన వారిని మళ్లీ ఎంపిక చేయడం ఎలా సాధ్యం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పది ఎకరాల భూమి ఉన్న రైతుల పేర్లు,ప్రభుత్వ ఉద్యోగులు,కాంట్రాక్టు ఉద్యగులు పేర్లు కూడా లిస్టుల్లో ఉండగా, నిజమైన పేదలు,వితంతువులు, దివ్యాంగులు మాత్రం పక్కకు నెట్టబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ సెక్రటరీలు మాజీ సర్పంచుల ఒత్తిడికి లోనవుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.పథకం అమలులో అధికారుల పాత్ర మౌనంగా మారడంతో ప్రజల్లో అనుమానాలు మరింత పెరిగాయి.
ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి లబ్ధిదారికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేసింది. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాల ఆధారంగా ఎంపికలు జరగాలని,జాబితాలు గ్రామసభల్లో ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కానీ పాల్వంచ మండలంలో ఈ విధానాలు కేవలం పత్రాలపైనే మిగిలిపోయాయి.పంచాయతీ సెక్రటరీలు పొరపాట్లు చేస్తూ ఒకరికి బదులు మరొకరికి ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.



స్థానికులు ప్రభుత్వాన్ని, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు."ప్రజా పాలన అని చెప్పుకునే ప్రభుత్వం గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఎంపికలు జరపాలి.మాజీ సర్పంచుల దుర్వినియోగాన్ని అరికట్టాలి. అర్హులకు న్యాయం జరగాలి" అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. రెండో విడతలో అక్రమాలు, రాజకీయ జోక్యాలు లేకుండా పథకం అమలు కావాలని ప్రజల ఆకాంక్ష.

పేదల సొంత ఇంటి కలను సాకారం చేయాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పాల్వంచ మండలంలో రాజకీయ ప్రయోజనాలకు బలికాకూడదని గ్రామస్థులు కోరుతున్నారు. అధికారులు తక్షణం విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశిస్తున్నారు.

## అదుపుతప్పి లారీ బోల్తా

కొత్తగూడెం, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):
కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గురువారం తెల్లవారుజామున యాష్ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. చంద్రుగొండ వైపు వెళ్తున్న కాంక్రీట్ మిల్లర్ తో ఉన్న టాటా ఏసీ ట్రాలీ మీద పడటంతో మిల్లర్, లిఫ్ట్ ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో టాటా ఏసీ లో ఉన్న వ్యక్తులకు గాని లారీ డ్రైవర్, క్లీనర్ కు ఎలాంటి గాయాలు కాలేదు. ఉదయం పూట కావడంతో ట్రాఫిక్ కు కొంత అంతరాయం ఏర్పడ్డది. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రించారు. త్రీ టౌన్ పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు రాక పోవ డంతో కేసు నమోదు చేయలేదు.



## కారేపల్లిలో ప్రారంభమైన అయ్యప్ప స్వామి దీక్షలు.

కారేపల్లి, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని కమ్యూనిటీ హాల్ లో గురువారం అయ్యప్ప దీక్షాదారులు పీఠం ఏర్పాటు చేసి మండల దీక్ష ను ప్రారంభించారు. 27 మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలలు ధరించి పీఠం వద్ద



పూజా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగసాయి గురు స్వాములు గుగులోత్ రాందాస్, కేతిమాల శీను,సంగు సాయి, పాలిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల పీఠానికి వంట సామాగ్రి వితరణ.

కారేపల్లి, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి :
సింగరేణి మండల కేంద్రం కారేపల్లిలో గల గంగమ్మ తల్లి ఆలయ సమీపంలోని కమ్యూనిటి హాల్లో కారేపల్లి అయ్యప్ప భక్త బృందం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పీఠం లో స్వాములకు నిత్య అన్నదానానికి అవసరమైన వంట సామాగ్రిని దాతలు గురువారం వితరణ చేశారు. వితరణ చేసిన దాతలు అప్పల శేఖర్ -లక్ష్మి, కొరుప్రోలు శ్రీ రామారావు-సునంద, మొరిశెట్టి శంకర్ నారాయణ, సంద్రు సుధీర్, చిక్క శ్రీనివాస్ -త్రివేణి, ఖమ్మం శ్రీ సాయి బాలాజీ మెడికల్, సాయి లక్ష్మి మెడికల్స్, మహేశ్వర మెడికల్స్, ఇల్లందు



యతేంద్రనాథ్- నీలిమలు స్టవ్, డెకిషలు ఇతర వంటకు అవసరమైన సామాన్లు అందించారు. కారేపల్లి హోతి ఎలక్ట్రికల్స్ ముఖీమ్ అబ్దుల్ , ఓరుగంటి రాజు లు 10 కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలకు అయ్యప్ప స్వామి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని అయ్యప్ప మాల దార స్వాములు దీవించారు.

## చేతికి అందిన పంట చెయ్యి జారేనా.

గుండాల. ప్రజా జ్యోతి. 23.
ఆరుగాలు కష్టించి పండించిన పంట చేతికందే సమయంలో చేజారి పోతుంది రైతులు శ్రమించి ఆరుగాలం కాపాడిన పంట వర్ష బీభత్సంతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది పిత్తు విత్తన నాటి నుంచి కంటికి రెప్పలా కాపాడుకున్న పంట నోటికాడికి వచ్చిందని అనుకుంటున్నా సమయంలో ఆగమైపోతుంది మండలంలో సగ భూభాగం పైగా మొక్కజొన్న విత్తగా బిత్తిన ప్రతి ఒక్క రైతుకు చేతికి అందే సమయంలో వర్షం కారణంగా తడిసి ముద్దయిపోతుంది మొక్కజొన్న అక్కడక్కడ కోసి ఆరబోసిన గింజలు వర్షం కారణంగా తడిసి ముద్దయ్యాయి కోయని పంట గత మూడు రోజుల వర్షం కారణంగా నేలపాలు అవుతుంది మొక్కజొన్న పూర్తిగా పండి రైతుకు నాలుగు పైసలు చేతికందు తాయని అనుకుని లోపే వరుని కారణంగా నీటిపాలైనాయి అక్కడక్కడ కొంత మేర మంచి ఉందని అనుకుంటున్నప్పటికీ ఈ వర్షం రెండు మూడు రోజులకు కూడా తగ్గకుంటే మొక్కజొన్న మొక్కపైనే మొలుకెత్తే అవకాశం ఉందంటున్నారు రైతులు ప్రస్తుతం ఉన్న ఈ వర్షాలు మరికొన్ని రోజులు ఇలాగే ఉంటే మొక్కజొన్న చేతికందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోడ్డుపై మొక్కజొన్నలు ఆరబోయడం మూలంగా వచ్చిపోయే వాహనదారులకు బాగా ఇబ్బంది అవుతున్నప్పటికీ రైతు పై ఉన్న అనురాగం కారణంగా ఏమీ అనలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వాలు రైతులకు శాశ్వత అవసరాలు తీర్చాల్సింది పోయి యూరియా లాంటి సమస్యలతో ఇబ్బందులు పెడుతున్నారని చెప్పవచ్చు రైతు పొలాల్లోనే కళ్ళం చేసి ఉంటే రోడ్డుపై దాన్యాన్ని ఆరబోయాల్సిన అవసరం ఉండేది కాదు ఈజీఎస్ ద్వారా అక్కడక్కడ చిన్నచిన్న కల్లాలు చేసినప్పటికీ వాటి ద్వారా ప్రయోజనం లేకపోవడంతో తారు రోడ్డు దిక్కు అయిందని చెప్పవచ్చు

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్,అక్టోబర్23,(ప్రజా జ్యోతి):
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం బూర్గంపహాడ్ మండలం ఆయన పర్యటించారు.ఈ పర్యటనలు భాగంగా ముందుగా లక్ష్మీపురం గ్రామంలో ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా కట్టించలేదని విమర్శించారు.ఆనాడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అని ఆనందంతో అంటున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని



తెలిపారు.రాబోయే రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.అనంతరం ఐటీడీఏ ద్వారా ప్రత్యేక కోటాలో మంజూరైన 139 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను,51మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం సారపాకలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి,మసీదు రోడ్ రూ.3.45 కోట్ల రూపాయలతో వాటర్ ట్యాంక్ మరియు అభివృద్ధి పనులకు,గాంధీనగర్ లో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఠాగూర్,తహశీల్దార్ ప్రసాద్,హౌసింగ్ ఏఈ,ఎంపీపీ బాలయ్య,మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రోసిరెడ్డి,మాజీ జడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ,టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్,మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్,మండల నాయకులు కైపు శ్రీనివాస్ రెడ్డి,చల్ల వెంకటనారాయణ,భజన ప్రసాద్, యువజన నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ తోనే తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి

రాయపర్తి అక్టోబర్ 23 ప్రజా జ్యోతి
వరంగల్ జిల్లారాయపర్తి మండల కేంద్రములో గురువారం నూతన బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేయడంజరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ నూతన పార్టీ కార్యాలయం





ప్రారంభం చేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించింది అని తెలిపారు.భారత్ ను విశ్వ గురువుగా తీర్చిదిద్దే విధంగా నరేంద్ర మోడీ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు అని, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ అధిక శాతం నిధులు కేటాయించి ఎలాంటి వివక్ష లేకుండా కృషి చేస్తున్నారు అని తెలంగాణ సమగ్రాభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ తోనే సాధ్యం అవుతుంది అని తెలిపారు.పార్టీ కార్యాలయం వేదికగా బీజేపీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అవగాహన కల్పించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసి రాయపర్తి మండలం లోని జెడ్పీటీసీ మరియు అన్ని ఎంపీటీసీ స్థానాలను, సర్పంచ్ లను కైవసం చేసుకునే విధంగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి,భాగాల నవీన్ రెడ్డి, పల్లె కుమార్, కొలుపుల శంకర్,వడ్లకొండ రవి,కన్నెకంటి కృష్ణారెడ్డి,చిన్నాల వాసు,గడ్డం నరేంధర్,ఎనగందుల శ్రవన్,దుంపల సంపత్, సతీష్, రాపాక ప్రశాంత్, పెండ్యాల గణేష్,మందపురి రాజు,నిమ్మల అనిల్,మంచాల సుమన్ ,గారే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీ!

బీర్కూర్ బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)
పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్బంగా బీర్కూర్ ఎంజెపిఎస్ పాఠశాలలో డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, పాఠశాల విద్యార్థులు



డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండాలి అనే అంశాలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీర్కూర్ పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ మహేందర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువతలో డ్రగ్స్ అలవాటు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి అవగాహనతో ఉండాలని, పోలీసుల కృషి సమాజాన్ని మత్తు పదార్థాల ముప్పు నుంచి రక్షించడంలో కీలకమని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్ వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అనుసరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## దీపావళి వారి జీవితాల్లో వెలుగులు తీసేసింది

### వేడుకల్లో పేలుడు వల్ల 125మంది కంటికి గాయాలు

న్యూఢిల్లీ, అక్టోబర్23 (ప్రజాజ్యోతి): జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి పండుగ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలోని కొన్ని కుటుంబాల్లో చీకటిని నింపింది. నేటి రోజుల్లో దీపావళి రోజు బాణాసంచా కాల్చడం పతాక స్థాయికి చేరింది. కొత్త కొత్త బాణాసంచా వీధుల్లో అందుబాటులోకి రావడంతో పిల్లలతో సహా పెద్దలు కూడా వాటిని కొనుగోలు చేసి కాల్చుతున్నారు. తాజాగా బాణాసంచా కాలుస్తుండగా అనుకోని ఘటన జరిగింది. తుపాకీ ఆకారంలోనే ఉండే బాణాసంచాను పిల్లలు పేలుస్తుండగా.. అందులోని విషపు రసాయనాలు పిల్లల కంటిపై పడి తీవ్ర ప్రభావం చూపింది. గన్ కాల్చేటప్పుడు.. గొట్టంలో పెట్టి గురి చూసి కాల్చుతారు. అలాగే చిన్నపిల్లలు కూడా కాల్చుతుండగా రసాయనాలు పేలి కళ్లపై పడ్డాయి . కేవలం రూ. 150-200 ఖర్చుతో తయారయ్యే కాల్షియం కార్బైడ్ తుపాకీ, పిల్లల జీవితాల్లో అంధకారం సృష్టించింది. కళ్ళకు గాయాలు కావడంతో పిల్లలందరిని ఆసుపత్రులకు తరలించారు. అయితే కొందరు పెద్దలు కూడా ఈ తుపాకిని పేల్చి తమ ప్రాణాల మీదికి తెచ్చుకున్నారు. ఆసుపత్రులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు 125 మందికి పైగా ఈ పేలుడు బారిన పడ్డారు. ఈ గ్యాస్ లైటర్, ప్లాస్టిక్ పైపు, సులభంగా దొరికే కాల్షియం కార్బైడ్తో ఈ బొమ్మ తుపాకిని తయారు చేస్తారు. పైపులో ఉన్న కార్బైడ్ నీటితో కలిసినప్పుడు ఆసిటైలిన్ వాయువు ఉత్పత్తి అవుతుంది. ఆ సమయంలో చిన్న చిమ్మటి చిమ్మరుతో భారీ పేలుడు సంభవిస్తుంది. పైపు పగిలిపోతే ప్లాస్టిక్ ముక్కలు కళ్లలోకి, ముఖంపైకి దూసుకెళ్లి తీవ్రమైన గాయాలు కలిగిస్తాయి. చాలా సార్లు పిల్లలు ఆసక్తిగా పైపులోకి చూడగానే పేలుడు జరిగి కళ్లకు, ముఖానికి, కార్నియాకు గాయాలయ్యాయి. భోపాల్ ఆసుపత్రుల నివేదికల ప్రకారం, వందకు పైగా బాధితుల్లో 20-30 శాతం మందికి తీవ్రమైన డ్యామేజ్ అయిందని పేర్కొంది. కొందరికి వెంటనే శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందని.. కొంతమందికి కార్నియా ట్రాన్స్ప్లాంట్ చేయాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు.

# ఆపదలో అండగా ఉండే ఆపద్బాంధవుడు కొండా మురళి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్గొండ రమేష్ గౌడ్

## వరంగల్ తూర్పులో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ జన్మదిన వేడుకలు

వరంగల్ సిటీ, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి): పేద ప్రజలకు ఆపదొస్తే అండగా ఉండే ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్గొండ రమేష్ గౌడ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళీ గౌడ్ దంపతులు, బత్తుల వినోద్ ల నేతృత్వంలో వరంగల్ నగరంలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు స్వీట్లు, పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వరంగల్ నగరంలో గల పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లు, నోట్ బుక్స్, పెన్నులు, పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి నల్గొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ నేతగా సమాజంలో అగ్రవర్ణాల ఎత్తుగడలను చిత్తు చేస్తూ రాజకీయంగా బలమైన శక్తిగా బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా ఉంటూ రాజకీయ చదరంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న గొప్ప పోరాట యోధుడు కొండా మురళీ అని కొనియాడారు. పార్టీలకతీతంగా ఎవరికి ఏ ఆపదొచ్చినా ఆ ఇంటి గడపను దాటితే చాలు ఆ ఆపద నుండి కాపాడే ధీరత్వం కలిగిన నాయకుడు కొండా మురళీ అని, ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలో అన్ని



నియోజకవర్గాల్లోని ప్రజలు ఏ సమస్య వచ్చినా కొండా మురళీని తలుచుకొని ఆయన హైద్రాబాదులో ఉన్న హన్మకొండలో ఉన్న ఆయన దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చి వారి సమస్యలను చెప్పుకున్న వెంటనే సమస్యకు పరిష్కారం చూపడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని కొనియాడారు. విప్లవ భావాలు కలిగిన కొండా మురళీ తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడే గొప్ప నాయకుడన్నారు. కొండా మురళీ ఆ గండి మైసమ్మ దీవెనలతో..ఆ పరమేశ్వరుని అనుగ్రహంతో..ఆ భద్రకాళి ఆశీస్సులతో నిండు నూరేళ్ల కలకాలం వర్ధిల్లాలని, ఆయన ఎంచుకున్న మార్గంలో మరిన్ని ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షించినట్లు నల్గొండ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు గిరిగిరి పుష్ప, సోమ లక్ష్మి, రాజమణి, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి**

**గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం**

**సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం**

**హెల్త్ సబ్ సెంటర్, ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల**

తుంగతుర్తి, అక్టోబర్ 23,(ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల ఆరోగ్యానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నుండి విడుదలైన రూ.20 లక్షల వ్యయం నూతనంగా నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ కు, తుంగతుర్తి మండల కేంద్రంలో రూ .20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్వహించనున్న సబ్ సెంటర్ కు భూమి పూజ చేశారు. అనంతరం తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రారంభించి నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుల పోసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు ముఖ్యపాత్ర





పోషించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో విద్యా, వైద్య రంగాల బలోపేతం కోసం కృషి చేస్తుందన్నారు. చాలా గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని, త్వరలో పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం,ఎంపీడీవో శేష్ కుమార్, పంచాయతీరాజ్ డిఇ లింగా నాయక్, ఏఈ మహేష్, టిపిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, పట్టణ అధ్యక్షుడు, తుంగతుర్తి ఉప్పుల రాంబాబు యాదవ్, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు,గంగరాజు, వెలుగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం వెంకన్న, మాజీ ఎంపిటిసి ఆంగోతు సోమ్లు నాయక్, గ్రామ కార్యదర్శి దుబ్బాక రఘు,దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, ముత్యాల వెంకటేశ్వర్లు, వీరబోయిన రాములు, సుమన్, రమేష్, జలంధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు.జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎక్కువ. ఏడాదిన్నరలో రూ.3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్‌లో భారత్ నుంచి హైదరాబాద్‌కు మాత్రమే స్థానం దక్కింది. బయో డిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ వనరులు అందించేలా యువతను తీర్చిదిద్దుతున్నాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ల నియామకం..


మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా నియమించిన అధికారులు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రకటించారు. జీపీవోలు, ఇంజినీర్లు, సర్వేయర్ల నియమకాలతో ఉపాధి అవకాశాలని తమ ప్రభుత్వం విస్తరించిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని నియమించామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగుల కలలు కల్లలు అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్,



సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# కేటీఆర్ పెడబొబ్బలు పెట్టి ఏం లాభం?

మొదటిపేజీ తరువాయి..

కాలం కేటీఆర్, కేసీఆర్ ఇద్దరు కలిసి తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. 'మీ బతుకు, నీ అయ్య బతుకు ఏమిటో తెలంగాణ ప్రజలు తేల్చేశారు. అధికారంలో ఉన్న రోజుల్లో సువర్ణపురం దొంగల్లా పాలన చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రగతిభవన్ గడీ కట్టుకున్నారు. మీ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు కరివేపాకులా వాడి పారేశారు. మా ముఖ్యమంత్రి అందరినీ గౌరవంగా చూస్తారు. మీలా గేటు దగ్గర అవమానించి పంపించడం లేదు. వేదికలపై మంత్రులను ఈసడించుకోలేదు, ఈకముక్కలా తీసిపారేయలేదు. దళిత డిప్యూటీ సీఎంను కారణం చెప్పకుండా బర్తరఫ్ చేసిన చరిత్ర కూడా కేసీఆర్‌దే' అని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.'అవినీతి సొమ్ములో వాటా అడిగిన సొంత బిడ్డను పార్టీ నుంచి గెంటివేసింది మీ చరిత్ర. పదేళ్ల అధికారంలో నిజాయితీ గల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పక్కన పెట్టి రిటైర్డ్ అధికారులతో రాజ్యం నడిపారు.



తెలంగాణ పోలీసులు ఏం పీ క ు త ు న్నా ర ం టా వాగుతున్నారు. వెయిట్ చేయి.. అన్ని చూస్తున్నాం. సొంత ఇల్లు చక్కబెట్టుకోలేని నువ్వు మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతావా?. నీ చెల్లెలు అడిగిన ఒక్క ప్రశ్నకైనా ఇప్పటివరకు సమాధానం చెప్పావా?. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కేటీఆర్ చేస్తున్న రాజకీయ ప్రదర్శనలను ఆపు. నువ్వెంత ఎగిరిపెడ్డా ఉపయోగం లేదు.. నీ మూతి పళ్లే రాలుతాయి చూసుకో' అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

మొదటిపేజీ తరువాయి..

అనుచరుడు, అప్పుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967